ప్రజాశక్తి
సోమవారం 30 డిసెంబర్ 2024
8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



ముగింపు సభలో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

తెలుగు విస్తృతిపై మదనం

ముగిసిన ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభ

నగరంలోని కెబిఎన్ కళాశాలలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల మహాసభ ఆదివారం ముగిసింది. మొదటగా చెరుకూరి రామోజీరావు సభా వేదిక 'ఇతర రాష్ట్రాల ప్రతినిధుల సదస్సు జరిగింది. ఈకార్యక్రమంలో ఇతర రాష్ట్రాలు, వివిధ దేశాల నుండి వచ్చిన తెలుగు బాషాభిమానులు పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల ప్రతినిధదుల సదస్సుకు రాష్ట్రేతరాంధ్రుల సమాఖ్య, ఖరగ్‌పూర్‌కు చెందిన రాళ్ళపల్లి సుందరరావు అధ్యక్షత వహించారు. పివిపిసి ప్రసాద్ (అహ్మదాబాద్), కె. రామస్వామి రెడ్డి (హోసూరు), బులుసు సావిత్రి (న్యూఢిల్లీ), సి.హెచ్. శ్రీనివాస్ (భిలాయ్), తురగా జయ శ్యామలా (ముంబై), యన్ఎస్ మూర్తి (బరంపురం), లంక సీత (న్యూఢిల్లీ), లేళ్ళవల్లి శ్రీదేవి (చెన్నై), ఆంధ్ర సాంస్కృతిక సంఘం, కొచ్చిన్‌కు చెందిన మధు తిమ్మన్న పాల్గొని మాట్లాడుతూ తెలుగును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహాసభలో రాజకీయ ప్రతినిధుల సదస్సును నిర్వహించారు. 'తెలుగు భాషాభివృద్ధి - తెలుగు భాషా పరిరక్షణ - రాజకీయ నాయకుల పాత్ర' అంశంపై కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత ఐపిఎస్ వి.వి. (జెడి) లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆతీయ అతిధులుగా శాసనమండలి సభ్యులు పి.అశోక్‌బాబు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ మాట్లాడారు.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ పేజీల్లో)

భూ సమస్యలకు పరిష్కారం దొరికేనా?

- 432 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి
- 21 రోజుల్లో 4,187 దరఖాస్తులు
- పాస్ బుక్‌లు, ఆర్‌వోఆర్‌లో సవరణలకు 1758
- భూముల రీ సర్వేపై 322
- 22 ఏ సమస్య పరిష్కరించాలని 243 వినతులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

భూ సమస్యలకు రెవెన్యూ సదస్సుల్లో పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పెద్ద సంఖ్యలో భూ సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో వినతులు సమర్పిస్తున్నారు. ఈనెల ఆరో తేదీ నుంచి 21వ తేదీ వరకు జిల్లాలోని 432 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో వివిధ భూ సమస్యలపై 4,137 దరఖాస్తులు అందించడం దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. 2025 జనవరి ఎనిమిదో తేదీలోపు మరో 72 గ్రామాల్లో సదస్సులు నిర్వహించాల్సి ఉంది. ఈ సదస్సుల్లోనూ మరిన్ని వినతులు రానున్నాయి.

రెవెన్యూ సదస్సుల్లో మచిలీపట్నం రెవెన్యూ డివిజన్‌లో 2078, గుడివాడలో 44 1241, వుయ్యూరులో 868 వినతులు అధికారులకు అందించారు. పాస్‌బుక్‌లు కోసం, ఆర్‌వోఆర్‌లో పేర్లు సవరణలకు అత్యధికంగా 1758 మంది, భూముల రీ సర్వేకు 322 మంది, 22 ఏ జాబితాలో చేరిన ప్రయివేటు భూములను రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాల నుంచి మినహాయించలని 248 మంది, ఎస్సైన్‌మెంట్ ల్యాండ్‌లోని ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని 133 మంది దరఖాస్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై 13, ప్రయివేటు భూముల ఆక్రమణలపై మరో 2, లంక భూములకు పట్టాలు కోరుతూ ఐదు, ఇళ్ల స్థలాలు, ప్రాజెక్టుల భూ సేకరణ సమస్యలపైన 8, ఇతర సమస్యలపై మిగిలిన దరఖాస్తులున్నాయి.

పరిష్కారం దొరికేనా?

ప్రజాసమస్యల పరిష్కార వేధిక (మీ కోసం)లోనూ భూ సమస్యలపై ఎక్కువగానే వినతులు అందుతున్నాయి. ఈ వినతుల్లో చాలా వరకు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఈనాం, 22 ఏ భూ సమస్య పరిష్కారానికి, ఎస్సైన్డ్ ల్యాండ్ పట్టాలు, ఎస్సైన్డ్‌లోని ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌లకు సంబంధించి ప్రభుత్వ పరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రెవెన్యూ యంత్రాంగం స్థానికంగా పరిష్కరించలేకపోతున్నారు. ఈ నెల 20వ తేదీన కంకిపాడు మండలం ఈడుపుగల్లు రెవెన్యూ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సైన్డ్ ఇళ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేస్తామని, 22ఏ భూముల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో సదస్సుల్లో వినతులు ఇవ్వడం ద్వారా తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

కూచిపూడి నృత్యం అజరామరం

● మంత్రి కందుల దుర్గేష్ ● ముగిసిన పతాక స్వర్ణోత్సవాలు

ప్రజాశక్తి - చల్లపల్లి : కూచిపూడి నత్యం అజరామరమనిపర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మొవ్వ మండలం కూచిపూడి కళాక్షేత్రంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీ సిదేంద్ర యోగి, కూచిపూడి కళా పీఠం, కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ సంయుక్తంగా కూచిపూడి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న పతాక స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం ముగిశాయి. రాష్ట్ర మంత్రులు కందుల సురేష్, కొల్లు రవీంద్ర, ఉప శభాపతి రఘు రామకష్ణంరాజు, శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా కళాకారులు పాల్గొని కూచిపూడి కళాక్షేత్రాన్ని దర్శించుకున్నారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నత్య ప్రదర్శనలు ఆహుతులను అల్లరించాయి. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 50 అడుగుల ఏకశిలపై కూచిపూడి నత్య భంగిమలతో పతాకాన్ని ప్రపంచానికి సమర్పించడం అద్భుతమైన కార్యక్రమంగా (మిగతా 2లో)

ప్రజల గొంతుక ఎంఎల్‌సి లక్ష్మణరావు

- పిడిఎఫ్ అభ్యర్థి గెలుపు అందరి బాధ్యత
- ఆత్మీయ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘలు



సమావేశంలో అభివాదం చేస్తున్న నేతలు

ప్రజాశక్తి-గుంటూరు : ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక, పెన్షనర్లు, ఇతర వివిధ వర్గాల ప్రజల సమస్యలను నిత్యం ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతూ పరిష్కారానికి కృషి చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వివిధ ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. 2025 మార్చిలో కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ స్థానిక ఎన్‌జిఒ కళ్యాణ మండపంలో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వివిధ వర్గాల ప్రజలు సమావేశంలో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలిలో ప్రజాగొంతుక వినబడాలి అంటే కెఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్మణరావుకు సొంత ప్రయోజనాలు ఏమీ లేవని, ప్రజాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ఆయన ప్రధాన అజెండా అని చెప్పారు. టీచర్, గ్రాడ్యుయేట్ల ప్రాతినిథ్యం కోసం కేటాయించిన ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో రాజకీయ నేతలు పోటీ చేయటం తగదన్నారు. ప్రత్యర్థులు ఎన్ని ప్రలోభాలు పెట్టినా ఇటీవల తూర్పు, పశ్చిమ గోదావరి ఎన్నికల్లో గెలుపొందిన పిడిఎఫ్ అభ్యర్థి స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలన్నారు.గత ప్రభుత్వం మాదిరిగానే నూతన ప్రభుత్వం కూడా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక, పెన్షనర్ల సమస్యలు ఒక్కటీ పరిష్కారం చేయలేదని, ఆరు నెలల పాలనలో వారి ఊసే లేదన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే కాలంలో (మిగతా 2లో)

నాటుసారా తయారీ, విక్రయదారులపై పీడీ యాక్ట్

● ప్రజాశక్తితో ఎక్సైజ్‌శాఖ ఎన్‌టిఆర్ జిల్లా ఇఎస్ శ్రీనివాసరావు



ఇంటర్వ్యూ

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన "ఈగల్" అనే కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా సారా, గంజాయి రహిత గ్రామాలను తీర్చిదిద్దడమే ధ్యేయంగా పని చేస్తున్నామని ప్రొహిబిషన్ అడ్ ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి (ఇఎస్) ఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో నిరంతరం పర్యవేక్షిస్తూ...నిఘా పెంచి సారా విక్రయించినా, గంజాయి అమ్మకాలు జరిగినా చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సారాను నిషేదించాలనే లక్ష్యంతో నాటు సారా, దాని ప్రమాదంపై గ్రామాల్లో విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సారా నిషేదానికి, మద్యం విక్రయాలు, ఎక్సైజ్ శాఖలో క్షేత్రస్థాయి దగ్గర నుంచి స్టేషన్ స్థాయి (మిగతా 2లో)



ఎన్నో వీరోచిత పోరాటాలు...

- మరెన్నో చారిత్రక ఉద్యమాలు వార్త 6లో
- తెలంగాణా పోరాట యోధులకు తిరువూరు ప్రాంతం బాసట

బియ్యం కుంభకోణంలో సూత్రధారి పేర్ని నాని : మంత్రి కొల్లు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, కలెక్టరేట్ (కృష్ణా)

గోదాములో బియ్యం మాయమైన కుంభకోణంలో సూత్రదారి, పాత్రదారి మాజీ మంత్రి పేర్ని నాని అని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. ఆదివారం మచిలీపట్నం ఆర్ అండ్ బి గెస్టు హౌస్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కేసుతో పాటు నాని పాల్పడిన ఇతర అక్రమాలపై విజిలెన్స్, సిబిఐ, సిట్, ఈడి విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడిన పేర్ని చట్టం నుంచి తప్పించుకోలేరని తెలిపారు. భార్య పేరుతో ఉన్న గోదాములో పేదలకు చెందాల్సిన 7,577 బస్తాల బియ్యం పందికుక్కులా బొక్కిన నాని మహిళలపై కేసులు పెడుతున్నారని, భార్య పేరును ఉపయోగించుకుని సానుభూతి కోసం డ్రామాలడటానికి చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని హితవుపలికారు. తప్పు చేస్తే మహిళలను అరెస్టు చేయకూడదని రాజ్యాంగంలో ఉందా అని ప్రశ్నించారు. బియ్యం దొంగతనం చేసిన కేసులో డబ్బులు కట్టేసినంత మాత్రాన నాని దొరయిపోడని అన్నారు. తప్పు చేశారు కాబట్టే నాని కుటుంబం నెల రోజులుగా తప్పించుకు తిరుగుతోందన్నారు. ఈ కేసులో చనిపోయిన తల్లిపై ప్రమాణం చేయడానికి నాని సిగ్గుపడాలని అన్నారు. బియ్యం కేసులో మేనేజర్ మొత్తం చేశాడని చెబుతున్న పేర్ని నాని ఆ మేనేజర్‌ను ఎందుకు దాచిపెట్టాడో సమాధానం చెప్పాలన్నారు. గతంలో పిల్లలను తీసుకెళ్లి పోలీసులతో కొట్టించి తనపై అక్రమ కేసు బనాయించారని గుర్తు చేసుకున్నారు. తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని పౌరసరఫరాల సంస్థతో నాని కుటుంబ సభ్యుల గోదాములో బియ్యం నిల్వలకు అద్దె ఒప్పందం చేసుకున్నారని, బియ్యం లోడింగ్ అన్ లోడింగ్‌కు బీహార్ కార్మికులను పనిలో పెట్టుకున్నారని చెప్పారు. చిలకలపూడి, కరగ్రహారంలోని గోదాములను మూతపెట్టి స్థానికంగా ఉపాధి పొందుతున్న 300 మంది కార్మికుల పొట్టకొట్టారని అన్నారు. మచిలీపట్నం పోర్టు సమీపంలో రైతుల నుంచి అడ్డగోలుగా లాక్కున్న 450 ఎకరాలపైనా విచారణ చేయిస్తామని తెలిపారు.

బాలిక కుటుంబాన్ని ఆదుకుంటాం

ఈనెల 27న మచిలీపట్నం కాసానిగూడెంలో మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన ఘటనలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలని ఆదివారం రాష్ట్ర గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యాన్ని వైద్యాధికారులని ఆడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంఘటన జరగడం దురదష్టకరమన్నారు. ఈ ఘటనకు పాల్పడిన నలుగురు నిందితులను ఇప్పటికే అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.

నాటు సారా తయారీ, విక్రయదారులపై పీడీ యాక్ట్

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల వరకు ఉన్న వాస్తవ పరిస్థితులు తదితర అంశాలపై ఇఎస్ ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూనిచ్చారు.

ప్రశ్న : నాటు సారా, గంజాయి విక్రయాల నిరోధానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?

నాటుసారా తాగడం వల్ల జరిగే అనర్ధాలు, ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ...అలాగే గంజాయి వంటి మత్తు పద్దార్ధాల వాడకం వలన కలుగు నష్టంపై ప్రొహిభిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ విస్తృత స్థాయిలో గ్రామాల్లో ప్రచారం చేయడం జరుగుతుంది. "నవోదయం" అనే కార్యక్రమం ద్వారా సారా రహిత గ్రామాలు, నాటుసారా నిషేదంపై అవగాహన సదస్సులతో పాటు ప్రజలను పలు రూపాల్లో అవగాహన, చైతన్యం కల్పించడం జరుగుతుంది. 'ఈగల్" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొని జిల్లా అంతటా పర్యవేక్షిస్తూ...ఎప్పటికప్పుడు సారాను అరికట్టడానికి విస్తృత స్థాయిలో తమ శాఖ పని చేస్తుందన్నారు. నిబంధనలకు విరుద్దంగా దొంగచాటుగా నాటుసారా కాస్తున్నా...విక్రయిస్తున్నా...అటువంటి వారిపై అవసరమయితే పి.డి యాక్ట్ సైతం నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. విజయవాడ సిటీ, చుట్టుపక్కల గ్రామాలు రామవరప్పాడు, జక్కంపూడి, కెబిఎన్ కళాశాల పరిసరాలు, కొత్తపేట, చుట్టుగుంట, రైల్వే స్టేష్, కృష్ణలంక తదితర ఏరియాల్లో ప్రత్యేక కేంద్రీకరణ పెట్టి గంజాయి, ఇతర మత్తు పదార్ధాల నియంత్రణకు పరిశీలన, నియంత్రణ చర్యలు తీసుకుంటునాం.

ప్రశ్న: మీ శాఖలో సిబ్బంది కొరత ఎంత వరకు ఉంది?

ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలో తమ శాఖపై అత్యధిక పని భారం పడుతుంది. ప్రస్తుతం మారిని ఎక్సైజ్ పాలసీ కనుగుణంగా మద్యం విక్రయాలను పర్యవేక్షించడానికి, ప్రభుత్వానికి రాబడి ఎక్కడా కుంటుపడకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అయితే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణాధికారులు, సిబ్బంది కొరత 40 శాతం ఉంది. దీని వలన పని భారం పెరిగి, ఉన్న వారిపై అధిక పని భారం పడుతుంది. ఒక రకంగా విధులు నిర్వర్తించాలంటే కత్తిమీద సాములా ఉద్యోగుల పరిస్థితి తయారయింది. విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ..ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ పరిధిలో సి.ఐ స్థాయి అధికారులు 12 మంది పని చేయాల్సి ఉండగా, ఒకరు భర్తీ కావాల్సి ఉంది. అలాగే సబ్ ఇనిస్పెక్టర్లు (ఎస్‌ఐ) 22 పోస్టులకు గాను 17 మంది మాత్రమే ఉండగా, ఐదు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. హెడ్ కానిస్టేబుల్స్ 36 మందికి 33 మంది, కానిస్టేబుల్స్ 121 మందికి కేవలం 69 మంది, జూనియర్ అసిస్టెంట్లు ఎనిమిది ఖాళీలున్నాయి. జిల్లాలోని 21 మండలాల పరిధిలో స్టాఫ్ తక్కువ మందే ఉండటంతో పర్యవేక్షణ ఇబ్బందిగా తయారయింది.

ప్రశ్న: సరుకు విక్రయం, బార్లు, షాపుల ద్వారా మీ శాఖకు గత నెలలో ఎంత రాబడి వచ్చింది?

మద్యం విక్రయాల ద్వారా ఎ-4 (బార్లు) ద్వారా రూ. 93.65 కోట్లు, అలాగే 113 షాపుల ద్వారా రూ.38 కోట్ల మేర రాబడి వచ్చింది. జిల్లా వ్యాప్తంగా 113 మద్యం షాపులకు గాను విజయవాడ సిటీలోనే 39 షాపులున్నాయి. ఈ షాపుల లైసెన్స్ అప్లికేషన్స్ ఫీజుల రూపంలో రూ. కోటి 16 లక్షలు రాబడి ప్రభుత్వానికి వచ్చింది. నాన్‌రిఫండబుల్ ఫీజుల రూపంలో రూ. కోటి మూడు లక్షలు, అలాగే రెండు ఇనిస్టాల్మెంట్స్‌లో లైసెన్స్ ఫీజుల రూపంలో రూ.113.54 కోట్లు రాబడి ప్రభుత్వానికి వచ్చింది. రాష్ట్రంలో ఎక్కడా రాని అప్లికేషన్లు ఎన్‌టిఆర్‌జిల్లాలో వచ్చాయి. సగటున ప్రతి షాపుకు 51 1/2 చొప్పున దరఖాస్తు చేశారు.

ప్రజల గొంతుక ఎంఎల్‌సి లక్ష్మణరావు

(మొదటి పేజీ తరువాయి)

ఆయా వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటానికి లక్ష్మణరావును గెలుపించుకోవాలన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 2007లో శాసన మండలి పునరుద్ధరించిన నాటి నుండి పిడిఎఫ్ అభ్యర్థులు 14 మంది గెలుపొంది, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నామని చెప్పారు. నీతి, నిజాయితీతో, పార్టీలతో సంబంధం లేకుండా అసెంబ్లీలో నిర్మాణాత్మక ప్రతిపక్ష పోషిస్తున్నామని చెప్పారు. ప్రత్యర్థులు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా ప్రజాబలమే పిడిఎఫ్ బలమని అన్నారు. వివిధ వర్గాల సమస్యలతోపాటు, గుంటూరు జిల్లాలోని గుంటూరు చానల్, వరికెపూడిశెల, ఇతర స్థానిక సమస్యలపైనా నిత్యం మాట్లాడుతుంది పిడిఎఫ్ మాత్రమేనని చెప్పారు. 30న తుది ఓటర్ల జాబితా విడుదలైన నాటి నుండి ప్రతి ఒక్క ఓటరుని ప్రత్యక్షంగా కలిసి, ప్రభుత్వ విధానాలు, పిడిఎఫ్ ప్రత్యామ్నాయా విధానాలను వివరించాలని కోరారు. సిఐటియు జాతీయ నాయకులు ఆర్.లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు భిన్నంగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ నిజమైన ప్రజాప్రతినిధిగా కెఎస్ లక్ష్మణరావు గుర్తింపు తెచ్చుకున్నాడని అన్నారు. అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు చేసుకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రస్తావించారని గుర్తు చేశారు. పిడిఎఫ్ అభ్యర్థి గెలుపు బాధ్యత గ్రాడ్యుయేట్ల అందరిదీ అని పేర్కొన్నారు.

రామ్ చరణ్ భారీ కటౌట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని వజ్ర గ్రౌండ్స్‌లో గ్లోబల్ స్టార్ రాంచరణ్ 256 అడుగుల భారీ కటౌట్‌ను ఇవాళ ఆవిష్కరించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు హాజరై కటౌట్ ను ఆవిష్కరించారు. హెలికాప్టర్ ద్వారా అభిమానులు పుష్పాభిషేకం చేశారు. రామ్ చరణ్ కటౌట్ ఇంటర్నేషనల్ వండర్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించింది. నిర్మాత దిల్ రాజు రికార్డును సంస్థ ప్రతినిధుల నుంచి అవార్డను అందుకున్నారు. మెగా అభిమానులకు షీల్డ్‌లను దిల్ రాజు అందజేశారు. అనంతరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడారు. అమెరికాలో గేమ్ ఛేంజర్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని, పవన్ కల్యాణ్‌ను ఆహ్వానించి.. వేడుక చేసుకునేందుకు ఇక్కడకు వచ్చానని అన్నారు. ఆయన ఇచ్చే తేదీని బట్టి త్వరలోనే వివరాలు వెల్లడిస్తామన్నారు. పవన్‌కల్యాణ్ డేట్ ఇస్తే జనవరి 4 లేదా 5న ఏపీలో మెగా ఈవెంట్ నిర్వహిస్తామన్నారు. జనవరి 1న ట్రైలర్, 10న సినిమా రిలీజ్ అవుతుందని, ఆ తర్వాత పండుగను ఒక రేంజ్‌లో మనమంతా చేసుకుందాం" అని ప్రకటించారు. గేమ్ ఛేంజర్ విడుదల అయ్యాక... ఓజీ పబ్లిసిటీకి షిఫ్ట్ అవుదామన్నారు.



ఐఎస్‌ఎ సౌత్ జోన్ కాన్ఫరెన్స్ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విశాఖపట్నం : ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్థియాలజిస్ట్స్ (ఐఎస్‌ఎ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం విశాఖపట్నంలోని రాక్‌డేల్ హోటల్‌లో జరిగింది. ఈసందర్భంగా 2025 సౌత్ జోన్ కాన్ఫరెన్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఐఎస్‌ఎ విశాఖపట్నం సిటీ బ్రాంచ్ ఆధ్వర్యాన జరిగిన ఈ సమావేశంలో ఎఎస్‌ఐ జాతీయ పూర్వ అధ్యక్షులు డాక్టర్ చక్రరావు, డాక్టర్ భీమేశ్వర్, డాక్టర్ కామేశ్వరరావు, డాక్టర్ కుచేలబాబు, డాక్టర్ కిరణ్, ప్రశాంతి, రాష్ట్ర అకడమిక్ చైర్మన్ డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్సులు డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ మాదన్మోహన్‌రెడ్డి, పలువురు ఇసి సభ్యులు పాల్గొన్నారు. వచ్చే ఏడాది జూలై 4, 5, 6 తేదీల్లో సౌత్ జోన్ కాన్ఫరెన్స్ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. సౌత్‌జోన్ కాన్ఫరెన్స్‌కు సుమారు వెయ్యి మంది అనస్థీషియా వైద్యులు హాజరవుతారని వెల్లడించారు.



బ్రోచర్ ఆవిష్కరణలో ఐఎస్‌ఎ నేతలు

3 నుండి సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభ : డివి.కృష్ణ

ప్రజాశక్తి - తిరువూరు : పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలను నిర్వహించటమే కాకుండా చివర వరకు నిలబడి ఫలితాలు సాధించిన ఘనత సిపిఎంకే దక్కుతుందని ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ తెలిపారు. జనవరి 3, 4, 5 తేదీలలో తిరువూరులో జరగనున్న సిపిఎం జిల్లా మహాసభల ఏర్పాట్లను ఆదివారం ఆయన ఆ పార్టీ నాయకుల, కార్యకర్తలతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో డి.వి.కృష్ణ మాట్లాడుతూ తిరువూరు నియోజవర్గంలో కిడ్నీ సమస్య తీవ్రంగా ఉందని 10 సంవత్సరాల క్రితం మొట్టమొదటగా సిపిఎం గుర్తించిందని చెప్పారు. కిడ్నీ రోగుల ప్రాణాలను కాపాడాలని ఉద్యమించామన్నారు. ఎ.కొండూరు, తిరువూరు, విస్సన్నపేట, గంపలగూడెం, నందిగామ, మైలవరం, రెడ్డిగూడెం, జగ్గయ్యపేట ప్రాంతాల్లో కిడ్నీ సమస్య చాలా తీవ్రంగా ఉందని చెప్పారు. సిపిఎం పోరాటాలతో విజయవాడ, నూజివీడు, తిరువూరు, ఏ.కొండూరు, జగ్గ య్యపేట ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. జూన్ నాటికి కృష్ణా జలాలను అందజేస్తామని కలెక్టర్ చెప్పినట్లు డివి.కృష్ణ చెప్పారు. తిరువూరు, ఎ.కొండూరు మండలాల్లో కిడ్నీ ఆసుపత్రులు నిర్మించాలని ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఏ.కొండూరు మండలంలో దళిత గిరిజనలకు మూడు సంవత్సరాల నుండి రావలసిన రూ.10 లక్షల 50 వేల ధాన్యం బకాయలు కోసం ఆందోళన చేసి సాధించామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్ల కార్యదర్శి డి.వి.కృష్ణ

కృష్ణానది కరకట్టు పక్కన 30 సంవత్సరాలుగా సిపిఎం చేస్తున్న ఆందోళన ఫలితంగా గత ప్రభుత్వం రూ.200 కోట్లతో నిర్మించిందన్నారు. విజయవాడ వరద బాధితులకు సిపిఎం కోటి యాభై లక్షల మందికి 24 రోజుల పాటు ఆహారం అందించిందన్నారు. పోరాటాల పురిటి గడ్డ తిరువూరులో 1960 తర్వాత సిపి ఎం జిల్లా మహాసభలు జరగటం ఇదే ప్రథమం కావడంతో పార్టీ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. జనవరి మూడో తేదీన తిరు వూరులో జరగనున్న భారీ బహిరంగ సభకు ఎన్టీఆర్ జిల్లా నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు, వామపక్ష భావజాలం గలవారు తరలివస్తున్నట్లు డివి కృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, కోట కళ్యాణ్, సిహెచ్.శ్రీనివాస్, సిపిఎం సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్యం అజరామరం

(మొదటి పేజీ తరువాయి)

అభివర్ణించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కూచిపూడి నత్యం ఆవిర్భవించిన మన రాష్ట్రంలో ఆదరణ లేకపోవడం బాధాకరం అన్నారు. కూచిపూడి నత్యం అజరామంగా విరాజిల్లే విధంగా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. మనది అని చెప్పుకొని సాంస్కతిక, సాంప్రదాయ కళలు అంతరించిపోకుండా చూసుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. మత్స్యశాఖ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూముఖ్యమంత్రి చంద్రబాబు కళల గురించి ఎప్పుడు మాట్లాడిన నోటి వెంట ముందుగా వచ్చేది కూచిపూడి గురించేఅని తెలిపారు.కూచిపూడి నత్యాన్ని అభివద్ధి పథంలోకి తీసుకెళ్లే బాధ్యత జిల్లా వాసిగా నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు.కూచిపూడి నత్య కళాకారులను ప్రోత్సహించేలా ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి అవకాశం కల్పించేలా కార్యాచరణ రూపొందిస్తాం అన్నారు.రాష్ట్రంలోని అన్ని శాఖల సమన్వయంతో, స్థలాలు కేటాయించి కూచిపూడి క్షేత్రాలు ఏర్పాటుతో.. భావితరాలకు కూచిపూడి నత్యాన్ని చేరువ చేసేందుకు కషి చేస్తాంఅన్నారు. ఉప సభాపతి రఘురామకష్ణం రాజు మాట్లాడుతూ మూడు దశాబ్దాల క్రితం సిద్ధేంద్ర యోగి క్షేత్రం మీదుగా ఆవిర్భవించిన కూచిపూడి నత్యం నేడు దశదిశలా విరాజిల్లుతూ దేశ సంస్కతి , సాంప్రదాయాలను ప్రదర్శనల ద్వార ప్రపంచ వ్యాప్తంగా దేశానికి కీర్తి ప్రతిష్టలు వచ్చాయన్నా రు.భాషకు, సంస్కతికి ప్రాధాన్యత ఇచ్చే ప్రజలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారన్నారు.దురదష్టవశాత్తు మన భాషను, సంస్కతిని, సాంప్రదాయాన్ని అంతం చేసే ప్రభుత్వమే ఐదేళ్లుగా ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ నేడు వాటిని కాపాడే ప్రభుత్వం రావడం ఎంతో సంతోషకరం అన్నారు. మన ఆంధ్ర సాంప్రదాయ నత్య కళ కూచిపూడిని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఎందరో మహానుభావులు తమ జీవితాలను అంకితం చేశారని వివరించారు.

కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలకు సర్వంసిద్ధం : ఎస్‌పి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్‌పి గంగాధరరావు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి 20 వరకు నిర్వహించే పోలీస్ ఫిజికల్ ఈవెంట్స్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పీ ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు. దళారీలు మాటలు నమ్మి మోసపోవద్దు. దేహదారుఢ్య పరీక్షలన్నీ పూర్తి పారదర్శకంగా జరుగుతాయన్నారు .దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా కాల్ లెటర్ తో నిర్దేశించిన తేదీ,సమయాల్లో ఒరిజినల్ సర్టిఫికేట్లు, జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. అభ్యర్థులు మైదానంలోకి వచ్చింది మొదలు ధ్రువపత్రాల పరిశీలన, కంప్యూటరీకరణ, దేహదారుఢ్య పరీక్షలు ముగించుకొని తిరిగి వెళ్లేంత వరకు చేపట్టవలసిన ప్రక్రియకు సంబంధించి పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రతి పరీక్ష అంశాన్ని అభ్యర్థులు గుర్తించేందుకు వీలుగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ ఈవెంట్స్ కు 7908 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని వీరిలో (6279 మంది పురుషులు, 1629 మంది స్త్రీలు) ఉన్నారన్నారు. దేహ దారుఢ్య పరీక్షలో ఎటువంటి లోపాలు లేకుండా పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు, 1600 మీటర్ల పరుగు,100 మీటర్లు పరుగు, లాంగ్ జంప్ ఈవెంట్స్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. అభ్యర్థుల కొరకు వైద్య శిబిరం, మంచినీరుతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

కుందేటి మురళీధర్‌కు నివాళి

ప్రజాశక్తి-కంకిపాడు : విలువలు కలిగిన మనుషులు నేటి సమాజానికి చాలా కీలకమని కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు అన్నారు. మండలంలోని ఉప్పులూరు గ్రామానికి చెందిన విజ్ఞానవంతులు, నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూణేలో ఫిజిక్స్ ప్రధాన ఆచార్యులుగా పనిచేసే పదవి విరమణ అయిన కుందేటి మురళీధర్ హైదరాబాదులో ఈనెల 27న గుండెపోటుతో మృతిచెందాడు. ఆదివారం స్వగ్రామం ఉప్పులూరు గ్రామంలో మురళీధర్ అంత్యక్రియలు జరిగాయి. మురళీధర్ మృతదేహానికి హరిబాబు, ఇతర ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. అనంతరం హరిబాబు మాట్లాడుతూ కుందేటి మురళీధర్ అందరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. మురళీధర్ ఏ రాష్ట్రానికి వెళ్లిన విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలతో మమేకమైయ్యేవారని అన్నారు. మురళీధర్‌కు నివాళులర్పించిన వారిలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి రంగారావు, కంకిపాడు మండల కార్యదర్శి టి నరేష్, నాయకులు వి శివశంకర్, ,సిహెచ్ శ్రీహరి, వి రమేష్ సిహెచ్ రెడ్డయ్య ,కే మురళి, ఏ నాగేశ్వరావు, ఎం చంటి ఎంపీపీ రాజ్యలక్ష్మి సర్పంచ్ సోనియా, ప్రజాశక్తి హెచ్ ఆర్ విభాగం బాధ్యులు వి తోడమల్ లు ఉన్నారు.

రామచంద్రయ్యకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎమ్మెల్సీ చెన్నం శెట్టి రామచంద్రయ్య కుమారుడు విష్ణు స్వరూప్ హఠాత్తుగా మృతి చెందడంతో అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, రామచంద్రయ్య గ్రామమైన కడప జిల్లా చలమారెడ్డి పల్లెలో ఆయన స్వగృహానికి వెళ్లి విష్ణు స్వరూప్ భౌతికాయానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామచంద్రయ్యను పరామ ర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏజిఅంర్ ఎస్-ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆదివారం ప్రమాణస్వీకారం చేసింది. అసోసియేషన్ అధ్యక్షుడుగా అబ్దుల్ సత్తార్, కార్యదర్శిగా వేమూరి పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులుగా బెజ్జంకి బ్రహ్మేశ్వరరావు, ముప్పా శివరామకష్ణ, వూర కిషోర్, సహాయ కార్యదర్శిగా తుమ్మల హిమకరబాబు, సంయుక్త కార్యదర్శిగా గండు భానుప్రకాశ్, కోశాధికారిగా గుండా తులసీరామ్, 11మంది గౌరవ సలహాదారులు, మరో 28 మంది కార్యవర్గ సభ్యులతో గౌరవ అధ్యక్షుడు నూకల సాంబశివరావు ప్రమాణ స్వీకారం చేయించారు. పలువురు అసోసియేషన్ సభ్యులు. పట్టణానికి చెందిన ప్రముఖులు ఈకార్యక్రమానికి హాజరయ్యారు.

మచిలీపట్నం సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు : మంత్రి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నగర సమగ్ర అభివద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం మంత్రి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కష్ణయ్య, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఇతర అధికారులతో కలిసి మూడు స్తంభాల సెంటర్ సమీపంలోని డంపింగ్ యార్డు, కుమ్మరిగూడెంలోని ఖాళీ ప్రదేశం, పోతేపల్లి జ్యువెలరీ పార్కులను సంద ర్శించి పరిస్థితులను పరిశీలించారు.



డంపింగ్ యార్డు, ఇతర ప్రదేశాలు పరిశీలిస్తున్న మంత్రి కొల్లు, తదితరులు

అనంతరం వారు కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, మున్సిపల్, రెవిన్యూ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తదుపరి స్థానిక రహదారులు భవనాలు అతిథి గహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పచ్చదనం, పారిశుద్ధ్యం నిర్వహణ, కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కష్ణయ్య మాట్లాడుతూ మచిలీ పట్నం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. త్వరలో డంపింగ్ యార్డులోని చెత్తను తరలించి ఆ ప్రాంతంలో పార్కు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారానే ఉపాధి కల్పన, ఆర్థిక అభివద్ధి, ప్రగతి సాధ్యం అన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జోనల్ అధికారి జోత్స్న, రీజనల్ అధికారి శ్రీనివాసరావు, బందరు ఆర్డీవో కే స్వాతి, నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, తహసిల్దార్ మధుసూదనరావు, కూటమి నాయకులు బండి రామకష్ణ, కుంచె నాని, గోపు సత్యనారాయణ, లంకె నారాయణ ప్రసాద్, మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.

కెసిపి రిటైర్డ్ ఉద్యోగుల సమ్మేళనం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఓ సంస్థలో కలసి మెలసి పనిచేసి రిటైర్ అయ్యాక ఎక్కడెక్కడో నివసిస్తూ కలుసు కుని కష్ట సుఖాలు పంచుకోవడం సంతోషకరమని కేసీసీమాజీ వైద్య అధికారి, సీనియర్ వైద్యుడు శివరామకష్ణయ్య అన్నారు. కేసీపీలో వివిధ హెూదాల్లో ఉద్యోగాలుచేసి ఉద్యోగ విరమణ చేసిన పలువురు ఆదివారం ఉయ్యూరులో కలుసుకుని కష్టసుఖాలు తెలుపు కుంటూ సంతోషంగా గడిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారినుద్దేశించి శివరామకష్ణయ్య మాట్లాడారు. ఆరోగ్య సూత్రాలు, ప్రస్తుత పరిస్థితులు తెలియచేసి, ఆరోగ్యం నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఈసందర్భంగా 75 సంవత్సరాల వ యస్సు నిండిన



వారిని ఘనంగా సత్కరించారు. కోటేశ్వరరావు, సాంబశివరావు తదిత రులు పాల్గొన్నారు.

13 నుంచి రాష్ట్రస్థాయి ఎడ్ల లాగుడు బలప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి-ఘంటసాల : సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఘంటసాలలో రాష్ట్రస్థాయి ఎడ్ల పూటీలాగుడు బలప్రదర్శన పోటీలు తానా మాజీ అధ్యక్షుడు, దివంగత, డాక్టర్ గొర్రెపాటి నవనీత కష్ణ మెమోరియల్ వారి ఆధ్వర్యంలో 2025 జనవరి 13 ,14 తేదీలలో నిర్వహిస్తున్నట్లు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బండి పరాత్పరరావు, శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్ తెలిపారు. ఆదివారం రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి వషభరాజముల నాటు బండి పోలు రాధాడి పూటి లాగుడు బల ప్రదర్శన పోటీల కరపత్రాలను వారు పలువురు గ్రామ ప్రముఖులతో కలిసి ఘంటసాలలో ఆవిష్కరించారు. పరాత్పర రావు, భాను ప్రకాష్ మాట్లాడుతూ ఈ పండుగను పురస్కరించుకొని ఘంటసాల లో రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి వషభరాజముల పూటీ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 13 సోమవారం ఉదయం 10 గంటలకు న్యూ జూనియర్స్ భాగంలో ప్రదర్శనలు. ఘంటసాల లో నిర్వహించబడతాయన్నారు. అలాగే జనవరి 14న ఉదయం 9 గంటలకు ఒంగోలు జాతి ఆవుల అందాల పోటీలు నిర్వహిస్తామని, అదే రోజు మంగళవారం ఉదయం 10 గంటలకు జూనియర్స్ అండ్ సీనియర్స్ విభాగాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తారన్నారు. విజేతలైన వషభ రాజముల యజమానులకు బహుమతులు అందజేస్తారన్నారు. ఈ ప్రదర్శన వివరాల కొరకు వేమూరి రాజేంద్రప్రసాద్ (9912430945) బండిపరాత్పరరావు (8919155334), కన్నెగంటి లక్ష్మీనారాయణ (9949319062) సంప్రదించాలన్నారు. ఈ పోటీలలో న్యూ జూనియర్ కి సమయం పది నిమిషాలు కాగా న్యూ జూనియర్స్ విభాగానికి బరువు 200 కిలోలు(2 క్వింటాలు), అదేవిధంగా జూనియర్స్ అండ్ సీనియర్స్ విభాగానికి సమయం పది నిమిషాలు బరువు 250 కిలోలు (2.5 క్వింటాలు) అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కాకుమాని రంగారావు, వేమూరి రమేష్, ఆయినపూడి కోటేశ్వరరావు, దోనేపూడి కిషోర్, గొర్రెపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

నాటక రంగానికి రామచంద్రరావు సేవలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఆనంద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమలో పౌరాణిక సాంఘిక నాటక రంగాలకు కీర్తిశేషులు సూరగం రామచంద్రరావు సేవలు చిరస్మరణీయమని పలువురు కళాకారులు కొనియాడారు. ఆదివారం ఆరో వార్డులో రామచంద్రరావు పార్వతమ్మ దంపతుల సంస్మరణ కార్యక్రమం వారి కుమారులు సూరగం జగన్మోహన్రావు రామకష్ణ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పౌరాణిక రంగస్థలంలనట్లు పుప్పాల వీరాంజనేయులు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించగా తొలుత రామచంద్రరావు పార్వతమ్మల విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కష్ణ యూని వర్సిటీ ప్రొఫెసర్ ఆనంద్ పాల్గొని ప్రసంగించారు. కీర్తిశేషులు రామచంద్రరావు తెలుగు నాటక రంగానికి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. నాటక రంగం ద్వారానే ఈనాడు తెలుగు దశదిశల విరాజుల్లుతుందన్నారు. నాటక రంగం బతికున్నంత కాలం తెలుగు భాషకు ఎటువంటి డోకా లేదని అందువల్ల నాటక రంగాన్ని ప్రోత్సహించడం అంటే తెలుగు భాషను ప్రోత్సహించడం గౌరవించడమే అన్నారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు వారు నటించిన పౌరాణిక సాంఘిక నాటకాలలోని పాత్రల ప్రత్యేకతను వివరించారు. అనంతరం కళాకారులు పుప్పాల వీరాంజనేయులు, పి నాంచారయ్య, బి అర్జున్ రావు, వేముల అంకంబట్లు నారాయణరావు, ఆర్ వీర ఆచార్యులు, కారాని రామకుమార్, సుదగాని వీర వెంకట రంగారావు, గాజుల కష్ణమూర్తి నాయుడు, బోలెమ్ రామారావు, వేముల సూరిబాబు, బెల్లంకొండ ఏడుకొండలు, హార్మోనిస్ట్ చింతలపూడి నాగేశ్వరరావులను ఐఏఎస్ అధికారి శ్రీధర్ బాబు చేతుల మీదుగా శాలువాలు జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యు లు కూడా పాల్గొన్నారు

25 శాతం వృద్ధి దిశగా రియల్ ఎస్టేట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కొత్త ఏడాదిలో రియల్ ఎస్టేట్ భవిష్యత్తు మరింత ఆశాజనకంగా కనిపిస్తుందని అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'రియల్ ఎస్టేట్ పరిశ్రమ పరిమాణం 2030 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని నివేదికలు సూచిస్తున్నాయన్నారు. 2025లో మాత్రమే, ఈ రంగం 25 శాతం వృద్ధి చెందుతుందని అంచనా అని అన్నారు. డెవలపర్‌లు శక్తి-సమర్థవంతమైన డిజైన్‌లు, పునరుత్పాదక శక్తితో నడిచే గృహాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో, పర్యావరణ అనుకూలత ఈ వృద్ధికి కేంద్రంగా మారిందన్నారు. స్మార్ట్ హోమ్ టెక్నాలజీలు, ఆటోమేషన్, అధునాతన సేఫ్టీ ఫీచర్‌లు టెక్-అవగాహన ఉన్న తరం అవసరాలను తీర్చడం ద్వారా రెసిడెన్షియల్ లివింగ్‌ను మరింత విప్లవాత్మకంగా మారుస్తాయన్నారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మెరుగుపరచబడిన పారదర్శకత, పటిష్టమైన నిబంధనలు ఎక్కువ కొనుగోలుదారుల విశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు. సురక్షితమైన పెట్టుబడి వాతావరణాన్ని నిర్ధారిస్తాయన్నారు. ఈ ధోరణులు భారతీయ రియల్ ఎస్టేట్ పరివర్తన దశను నొక్కిచెబుతున్నాయని తెలిపారు. దేశ ఆర్థికాభివద్ధికి కీలక భాగస్వామిగా నిలుపుతున్నాయని రాకేష్ రెడ్డి పేర్కొన్నారు.

గొలుసు దొంగ అరెస్టు

ప్రజాశక్తి - వత్సవాయి : ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళా మెడలో గొలుసు అపహరించి పారిపోతున్న దొంగను చాకచక్యంగా పట్టుకున్న సంఘటన మండలంలోని గోపినేనిపాలెం నక్కపేట గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా వైరా మండలం హసన్పర్తి గ్రామానికి చెందిన గంతోటి బాలశౌరి కరుణమ్మ దంపతులు మోటార్ సైకిల్‌పై పెనుగంచిప్రోలు మండలం ముల్లపాడులోని వారి కుమార్తె ఇంటికి వచ్చారు. అక్కడనుండి జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామంలో ఉంటున్న మరో బంధువు ఇంటికి వెళుతుండగా మక్కపేట గోపినేని పాలెం గ్రామాల మధ్య వెనకనే మరో ద్విచక్ర వాహనంపై వస్తున్న యువకుడు కరుణమ్మ మెడలో ఉన్న రూ.2 లక్షల విలువ కలిగిన బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. దీంతో బాధితులు అదే రోడ్లో వెళున్న వాహనదారులకు విషయం తెలుపగా వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పోలీసులు మంగోల్లు గండ్రాయి రహదారిలో నిఘాపెట్టి గంజాయి చెక్‌పోస్ట్ వద్ద తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా కోదాడ గ్రామానికి చెందిన బాలాజీ నగర్‌కు చెందిన బర్మా వత్తు నాగరాజుగా గుర్తించారు. పోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టిడిపి కోసం కష్టపడితే రౌడీషీట్, పోలీసుల వేధింపులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : తాను తెలుగుదేశం పార్టీ కోసం ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు చేస్తే ఆనాడు ఉన్న ప్రభుత్వాలు నాపై కేసులు పెట్టి వేదించాయనీ, ఇప్పుడు మా ప్రభుత్వం వచ్చినా సరే మా పార్టీలో రెండు వర్గాలుగా ఏర్పడటంతో, తమ పార్టీలో తాను విజయబాబు వర్గంలో ఉండటంతో మండల అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి చెప్పినట్లు స్థానిక ఎస్ఐ తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారని తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.



రౌడీ షీటర్‌గా స్టేషన్‌లో ఉన్న వెంకటేశ్వరరెడ్డి

ఆదివారం జరిగిన కొన్ని సంఘటనలను గురించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో, అప్పటి మంత్రి కొలుసు పార్థసారథికి వ్యతిరేకంగా నాటి టిడిపి ఎమ్మెల్యే దేవినేని ఉమామహేశ్వరరావుతో కలిసి ధర్నా నిర్వహించామనీ, ఆనాడు రేషన్ బియ్యం అవకతవకలపై తాడిగూడెం వద్ద ధర్నా, రాస్తారోకో చేశామనీ, రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెం గ్రామం మిట్టగూడెంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో టిడిపి నాయకులతో కలిసి అనేక ఆందోళనలు చేపడితే ఆనాటి ప్రభుత్వం తనపై కేసు నమోదు చేసి రౌడీ షీట్ ఓపెన్ చేశారని తెలిపారు. సాగునీటి కోసం, తాగునీటి కోసం నాడు టిడిపి పిలుపుతో కాల్వలపై ధర్నాలు చేస్తే ఆనాడు కాంగ్రెస్, తర్వాత వైసిపి ప్రభుత్వాలు తనపై కేసులు నమోదుచేశాయనీ తెలిపారు. టిడిపి కోసం, ప్రజల కోసం నాపై కేసులు నమోదయ్యాయి గానీ తనపై కేసులు లేవన్నారు. ప్రస్తుతం టిడిపి అధికారంలో ఉన్నప్పటికీ తాను టిడిపి సీనియర్ నేత, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.వి.వి.సత్యనారాయణ (విజయబాబు) వర్గంలో ఉండటం వల్ల టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి చెప్పిన విధంగా స్థానిక ఎస్ఐ తనపై కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉత్సాహంగా శారద కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని శారద కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఉత్సాహ భరితంగా జరిగింది. శారద కళాశాల ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆదివారం కళాశాలలో పూర్వవిద్యార్థుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులు, పూర్వ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. గత యాభై ఏళ్ళలో చదువుకున్న విద్యార్థులు నేడు ఎంతో మంది ఉన్నత స్థానంలో ఉన్నారు. వారంతా తాము చదువుకున్న కళాశాలకు వచ్చి ఒక్కసారిగా తమ కళాశాల మధుర స్మతులను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు పలుకరించుకుంటూ ఆప్యాయతను పంచుకున్నారు. సాయంత్రం5 గంటల వరకు. ఉల్లాసంగా గడిపి ఒక్కసారిగా తమ కళాశాలను వెడుతున్నమనే భావనతో బాధపడుతూ వెళ్ళారు. అంతకు ముందు జరిగిన ప్రారంభ సమావేశంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ సి.ఎ.కుండా రామ నారాయణ అధ్వర్యంలో. కళాశాల పూర్వ అధ్యాపకులు సుమారు 200 మందిని ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు కూడా 50 ఏళ్ల గుర్తుగా జ్ఞాపికను ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి సి.ఎ.రామ నారాయణ మాట్లాడుతూ శారద కళాశాల గోల్డెన్ జూబిలీ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమావేశానికి పెద్ద స్థాయిలో స్పందన వచ్చిందని అన్నారు. 200 మందికి పైగా స్టాఫ్ పాల్గొన్నారని అన్నారు. శారద కళాశాల 1974లో శారద



రిటైర్డ్ అధ్యాపకులను సన్మానిస్తున్న దృశ్యం

ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రారంభమైందన్నారు. తొలుత అద్దె భవనంలో ప్రారంభమైందని తరువాత ఆధునిక వసతులతో కూడిన భవనాన్ని ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కోర్సు పూర్తయ్యేలోగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో క్యాంపస్ ప్లేస్ మెంట్ సెల్ ప్రారంభించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. రానున్న కాలంలో విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించి విద్యను అందిస్తామని తెలిపారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కూడా పాలు పంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఆర్.డి.షా, ఉపాధ్యక్షులు లింగ మూర్తి, శారద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేశ్వర శర్మ , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.శ్రీధర్, శారద స్కూల్ ప్రిన్సిపాల్ ఎ.ఎల్.ఎన్.మూర్తి, సొసైటీ ట్రెజరర్ ఎస్.వి.ఎన్.వర ప్రసాద్, సొసైటీ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - వత్సవాయి : మంగళ్ గ్రామంలో ఇసుకను అక్రమంగా డంపు చేసిన ఇసుకాసురులపై కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరిపించాలని నీటి సంఘం డిసి ఉపాధ్యక్షుడు మన్నె నారాయణ టిడిపి గ్రామ అధ్యక్షులు బొల్లం పురుషోత్తం డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను కొందరు బడా వ్యాపారులు అక్రముగా మున్నేరు నుంచి ఇసుకను తరలించి గ్రామంలో ని వడ్ల మిల్లు ఆవరణంలో డంపు చేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. అధికారులు ఈ డంపును పరిశీలించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిధులు స్వాహాపై విచారించాలి

ప్రజాశక్తి వత్సవాయి : మంగోళ్ళు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో జరిగిన నిధులు స్వాహా చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ అన్నెపాక వీరబాబుపై సమగ్ర విచారణ జరిపి నిధులు తిరిగి రాబట్టాలని డివిఆర్ ఎన్ఎస్‌పిడిసి ఉపాధ్యక్షులు మన్నె నారాయణ టిడిపి గ్రామ అధ్యక్షులు పురుషోత్తం డిమాండ్ చేశారు. 2019 నుంచి వరకు చేపట్టిన ఉపాధి పనుల్లో లక్షలాది రూపాయలు ప్రభుత్వ దాన స్వాహా చేసిన అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఘుమ ఘుమలాడే స్వీట్స్‌కు కేరాఫ్ శ్రీ బాలాజీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అసలే పండుగల సీజన్.. ఏడాదిలో అందులోనూ న్యూఇయర్ తర్వాత ముచ్చటగా వచ్చే మూడురోజుల పాటు జరిగే సంక్రాంతి పండుగలో స్వీట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలో ఇలాంటి స్వీట్లు ఆరగించే వారికి విజయవాడ వన్‌టౌన్‌లోని బాలాజీ స్వీట్లు మంచి ఆతిథ్యాన్ని ఇస్తున్నాయి. 1996లో విజయవాడ వన్‌టౌన్ రమణయ్య కూల్‌డ్రింక్స్ సెంటరులోని విన్నకోటవారి చౌక్‌లో బాలాజీస్వీట్స్ సంస్థను కనమర్లపూడి సుబ్బారావు ప్రారంభించారు.

నోరూరించే వివిధ రకాల స్వీట్ ఐటమ్స్ : కాజు ఐటెమ్స్ బైటు మిక్సింగ్‌లో నాలుగు ఫ్లేవర్లు ఉన్నాయి. క్యారమల్ గుజ్యా, కాజు హనీ టాటో, బాదం రాకే, కాజు కత్రీ స్వీట్లు బాగా ఆకట్టుకుంటున్నాయి. ఘీ స్వీట్స్ నెయ్యితో తయారుచేసిన మలాయి లడ్డూ, నేతి మైసూర్ పాక్, హార్లిక్స్ కలాఖండ్, కిస్‌మిస్ కలాఖండ్, వైట్ కలాఖండ్, డ్రైఫ్రూట్స్ హల్వా, బాదం పిస్తా హల్వా, బాంబే హల్వా, పైనాపిల్ హల్వా, డ్రైఫ్రూట్స్‌పాకం చాలా రుచికరంగా ఉన్నాయి. బెంగాళి స్వీట్లలో మలాయసాండ్‌విచ్, క్యారెట్



శ్రీ బాలాజీ స్వీట్ షాపు ప్రొప్రైటర్ సుబ్బారావు

బెంగాళీ, కలాజామున్, వైటో బెంగాలీ, కాజు కట్‌జామ్స్, సన్నబూందీ లడ్డూ, లావు బూందీ లడ్డూ, అన్నమయ్య లడ్డూ, తొక్కుడు లడ్డూ, మాల్‌పూరి విరివిగా అమ్ముడుపోతున్నాయి. మధుమేహం (షుగర్) వ్యాధిగ్రస్తుల కోసం స్పెషల్‌గా కొన్ని స్వీట్లు సిద్ధంగా ఉంచారు.

ట్రెడిషనల్ స్వీట్స్ : ట్రెడిషినల్ స్వీట్లలో పాపిడి, ఖాజా, బాద్‌షా, గుల్లమైసూర్ పాక్, చిన్న కోవాలు, జాంగిరి, లూజు కళాకంద్, బందర్ హల్వా నోరూరిస్తున్నాయి. చూడగానే తినాలనిపించేలా హాట్స్ కాజు పకోడి, మసాలాకాజు, బెండకాయఫ్రై, పొటాటో జింజిర్ ఫ్లేవర్‌సోమాస్టిక్, బీట్‌రూట్ చెక్కలు, పాలక్ చెక్కలు ఉన్నాయి.

కొనుగోలుదారులకు నాణ్యమైన స్వీట్లు


శ్రీ బాలాజీ స్వీట్స్ ప్రొప్రెయిటర్ సుబ్బారావు కనమర్ల పూడి, మేనేజర్ రాజు

గత మూడు దశాబ్ధాలుగా విజయవాడలోని మా సంస్థ శ్రీ బాలాజీ స్వీట్స్ ద్వారా అనేక రకాలైన స్వీట్లు, హాట్స్, బేకరీ ఐటెమ్స్‌కు ఖాతాదారులకు అందిస్తున్నాం. నాణ్యత విషయంలో ఖచ్చితమైన ప్రమాణాలను పాటిస్తున్నాం. దేశ విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు సైతం వివిధ రకాల స్వీట్లను ప్యాకింగ్ చేసి పంపిస్తున్నాం. అందుబాటులో ధరల్లోనే విక్రయాలు జరుగుతున్నాయి.

కవిత్వ విమర్శలో పదునైన ఆయుధం 'చెమట చెక్కిన వాక్యం'

ప్రముఖ విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య

ప్రజాశక్తి - విజయవాడ : తెలుగు కవిత్వ విమర్శలో పదునైన ఆయుధంగా కెంగార మోహన్ రాసిన చెమట చెక్కిన వాక్యం నిలుస్తుందని ప్రముఖ కవి విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య అన్నారు. ఆదివారం ఉదయం విజయవాడలోని బాలోత్సవభవన్ లో చెమట చెక్కిన వాక్యం కవిత్వ పరామర్శ గ్రంధాన్ని ఆయన ఆవిష్కరించారు. సభకు సాహితీ స్రవంతి మాజీ రాష్ట్ర అధ్యక్షులు వొరప్రసాద్ అధ్యక్షత వహించారు. 60 కవిత్వ పుస్తకాలను లోతైన దక్పథంతో మార్కిస్ట్ కోణంలో చూడడం సామాజిక కోణంలో విశ్లేషించడం చేశారని మానవీయ కోణంలో వివరించడం ఈ పరామర్శ ప్రత్యేకత అన్నారు. ప్రసిద్ధ కవులు మొదలుకొని వర్తమాన కవుల సంపుటాలను తనదైన శైలిలో పరిచయం చేయడం వల్ల ఈ గ్రంథం వైవిధ్యతను సంతరించుకున్నదని అన్నారు. ప్రముఖ కవి జి.వెంకటకష్ణ మాట్లాడుతూ ఈ చెమట చెక్కిన వాక్యాన్ని వివిధ కోణాల్లో విశ్లేషించినప్పుడు స్థానిక కవులు మొదలు అంతర్జాతీయ కవుల వరకు పరిచయం చేయడం అరుదైన సందర్భంగా. కే శివారెడ్డి, లోసారి సుధాకర్ గుంటూరు శేషేంద్ర శర్మ, సి.నారాయణరెడ్డి, అప్సర్ కవులు మొదలుకొని అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ప్రపంచ విప్లవకారుడు పాబ్లో నేరుడా ఇరానియన్ కవి అబ్బాస్ కియరోస్తమి కవుల కవిత్వాలను విమర్శనాత్మక దక్పథంతో చూశాడని అనేక సూత్రీకరణలు ఇందులో కనిపిస్తాయని అన్నారు. ముందుమాటలో డార్విన్, సిగ్మాండ్ ఫ్రైడ్ కార్ల మార్క్స్ మొదలైన వారి జీవితాలను చదివినప్పుడు ఆధునిక సాహిత్యానికి భూమిక ఏర్పడుతుందని చెప్పడం భిన్నంగా ఉందన్నారు. దేశకాల పరిస్థితులకు అనుగుణంగా ప్రగతిశీల సాహిత్యాన్ని మాత్రమే ఎంచుకోవడం వల్ల ఈ రచన విభిన్నంగా కనిపిస్తుందన్నారు. సామాజిక ఉద్యమాలు బహుజన ఉద్యమాలు మైనార్టీ ఉద్యమాలు వివిధ అస్తిత్వ ఉద్యమాల కవులను ప్రత్యేకంగా పేర్కొనడం వల్ల ఈ కవిత్వ గ్రంథం తెలుగు సాహిత్య లోకంలో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకుంటుందన్నారు. ఇటీవల కాలంలో వచ్చిన విమర్శ గ్రంథాల్లో ముందు వరుసలో ఉంటుందన్నారు. ప్రముఖ కవి, ఏ సి బి అడిషనల్ ఎస్పీ లోసారి సుధాకర్ మాట్లాడుతూ ఈ కవిత్వ విమర్శ గ్రంథం విమర్శకు కొత్తదారులు పరిచిందన్నారు. ప్రగతిశీల సాహిత్య దక్పథాన్ని ఈ గ్రంథం ధ్రువీకరించగలిగిందని అన్నారు. కవి దక్పథాన్ని కవిత్వ దక్పథాన్ని బేరీజు వేసి సరికొత్త సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టినట్లు అయిందన్నారు. కవిత్వ లోకంలో ఉంటున్న వర్ధమాన వర్తమాన కవులకు ఈ గ్రంథం పాఠ్యపుస్తకం అన్నారు. వొరప్రసాద్ మాట్లాడుతూ ఈ గ్రంథం కవిత్వాన్ని మాత్రమే ఎంచుకోవడం కవిత్వపు లోతులను స్పృశించడం వల్ల



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మీ నరసయ్య, తదితర ప్రముఖులు

విమర్శ విస్తతి పెరిగిందన్నారు. కవిత్వంలో వస్తు శిల్ప వైవిధ్యాలను చెబుతూ ఎత్తుగడలను విశ్లేషిస్తూ కవిత్వం అంటే ఇలా అని ధైర్యంగా చెప్పగలిగారని అన్నారు. స్పందనగా కెంగార మోహన్ మాట్లాడుతూ కవిత్వాన్ని ప్రాంతాలకతీతంగా వర్గాలకతీతంగా తీసుకోవడం జరిగిందని కవిని కవిత్వాన్ని సామాజిక మార్పు దిశగా నడిపించడమే తన లక్ష్యమని అన్నారు. వర్తమాన సాహిత్యంలో అనేక ధోరణులు కలగాపులగం చేస్తున్న సందర్భంలో గొప్ప విమర్శతో తెలుగు సాహిత్యంలో కవిత్వాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ గ్రంథం రాయడం జరిగిందన్నారు. ఈ గ్రంథాన్ని కవులు విమర్శకులు ఆదరిస్తారన్న నమ్మకం ఉందన్నారు. సభలో తొలిప్రతిని ప్రముఖ కథారచయిత మారుతి పౌరోహితంకు అందించారు. ఈ కార్యక్రమంలో కవులు శిఖామణి, వైష్ణవి శ్రీ, సత్యాజి, జాషువా విజ్ఞాన కేంద్రం కార్యదర్శి నారాయణరావు, సాహితీ స్రవంతి నంద్యాల జిల్లా కార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు, గుడివాడ కార్యదర్శి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. సభను సాహితీ స్రవంతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్య రంజన్ ప్రారంభించగా, సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతిశ్రీ వందన సమర్పణ చేశారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
5
సోమవారం 30 డిసెంబర్ 2024

నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదు లను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించు కోవచ్చునన్నారు.

వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక గన్నవరం జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్‌లో బిగ్ టీవీ ఆధ్వర్యంలో క్యూర్ అండ్ కేర్ హాస్పిటల్ సౌజన్యం ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథి టిడిపి నాయకులు యార్లగడ్డ సతీష్ కుమార్, బిజెపి నాయకులు చిగురుపాటి కుమార్ స్వామి మెడికల్ క్యాంపుని ప్రారంభించారు. బిపి,షుగర్, ఈసీజీ, ఏకో, జనరల్ చెకప్, ఇతర పరీక్షలను ప్రజలు వినియోగించుకున్నారు. ప్రముఖ డాక్టర్ జాస్తి అశోక్ కుమార్. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ తబీష్ సయ్యద్, ఇంటర్వెన్షన్ కార్డియాలజిస్ట్ గుండె వైద్య నిపుణులు. డాక్టర్. ఏ. వంశీ, ఎం ఎస్ ఆర్థోపెడిక్ కన్సల్టెంట్ డాక్టర్ ఎస్ ఉదయ్ కిరణ్. ఎంఎస్ జనరల్ సర్జరీ కన్సల్టెంట్ డాక్టర్ పావని మాణిక్య గైనకాలజిస్ట్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ రోహిత్ ఎంబీబీఎస్ డాక్టర్ దివ్య ఎంబిబిఎస్ డాక్టర్ ఫారిన్ పాల్గొన్నారు.



షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : ఎజికె షటిల్ కోర్ట్ 8వ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన టోర్నమెంట్లో సతీష్, కేసీఆర్ టీం జోసఫ్, ఖాన్‌లపై గెలుపొందినట్లు యుటిఎఫ్ కృష్ణాజిల్లా సహ అధ్యక్షులు నీలం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం ఎజికె షటిల్ కోర్ట్ 8వ వార్షికోత్సవం సందర్భంగా టోర్నమెంట్ జరిగింది. ఈ సందర్భంగా విజేతలకు కష్ణా జిల్లా డిసిబి సెక్రెటరీ షేక్ జాన్ సాహెబ్ చేతుల మీదుగ బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పట్టణ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఏజికె షటిల్ సభ్యులు పాల్గొనడం జరిగిందన్నారు.

చేతులతో గ్రీటింగ్ కార్డ్ కాంటెస్ట్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈ తరం చిన్నారులకు గ్రీటింగ్ కార్డులకు ఉన్న ప్రాముఖ్యతను తెలియపరచి వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో నగరంలోని గాయిత్రి నగర్‌కి చెందిన 'స్ఫూర్తి' క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం 'గ్రీటింగ్ కార్డ్ కాంటెస్ట్' ఉత్సాహంగా జరిగింది. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పుట్టినరోజు, పండుగలు, నూతన సంవత్సరం ఇలా పలు అంశాలపై ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టెక్నిక్‌లు వాడి అబ్బురపరిచే కార్డులు రూపొందించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో 'స్ఫూర్తి' శ్రీనివాస్ మాట్లాడుతూ సాంకేతికంగా ఎంతో ముందుకు వెళ్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈతరం చిన్నారులకు ప్రేమ, ఆప్యాయత లతో ఇచ్చి పుచ్చుకునే గ్రీటింగ్ కార్డుల ప్రాముఖ్యత తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కాంటెస్ట్‌లో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని జి.స్నేహ పర్యవేక్షించగా యువ చిత్రకారుడు గోపీ మనోజ్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.



క్రీడా హబ్‌గా మచిలీపట్నం :మంత్రి కొల్లు



క్రికెట్ ఆడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : క్రీడలపట్ల అందరికీ ఆసక్తి ఉంటుందని కానీ ఆరు పదుల వయసులో కూడా ఉత్సాహంగా పాల్గొం టున్న వారిని చూస్తుంటే సంతోషంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని నేషనల్ కాలేజీ గ్రౌండ్‌లో అయ్యగారి సుబ్బారావు స్మారకంగా ఏర్పాటు చేసిన పి.ఎల్.వి.నరసింహరావు, డి.వి.ఎస్.ఆర్.కుమార స్వామి వెటరన్ క్రికెట్ టోర్నీలో పాల్గొన్నారు. కాసేపు క్రికెట్ ఆడి అలరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పుడు క్రీడల్లో ఎక్కువ సమయం కేటాయించే వారమని, అందుకు నేషనల్ కాలేజీ గ్రౌండ్ వేదికగా నిలవడం మరింత సంతోషంగా ఉందన్నారు. మచిలీపట్నాన్ని క్రీడాహబ్‌గా మారుస్తా మన్నారు. మచిలీపట్నంలో కొత్త క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు టీసుకోవాలని ఎంపీ కేశినేని చిన్నిని కోరామని, అదే సమయంలో మచిలీపట్నంలో మరిన్ని క్రీడా మైదానాలు నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే బందరులో స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. మచిలీపట్నంలో గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. బందరులో ఒక అర్బన్ ఫారెస్ట్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నానని, డంపింగ్ యార్డ్ పూర్తిగా తొలగించి అక్కడే పార్కు ఏర్పాటు చేసి చూపిస్తాన్నారు. అనంతరం విజేతలకు ట్రోఫీ అందించారు.

చదరంగం పోటీలకు విశేష స్పందన



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : స్థానిక కష్ణలంకలో అమరజీవి పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ పాఠశాలలో స్టేట్ ర్యాంకింగ్ చదరంగం పోటీలకు మారుమూల ప్రాంతాల నుంచి సుమారుగా 350 మంది క్రీడాకారులు పాల్గొన్న చదరంగా పోటీలు అపూర్వ స్పందన కనిపించింది. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ డాక్టర్ జి లక్ష్మీశ పాల్గొన్నారు. క్రీడాకారులు, తల్లిదండ్రులను ఉద్దేశించి క్రీడా స్ఫూర్తి నింపి చదరంగం ఆడటం వల్ల విద్యార్థిని విద్యార్థులలో సజనాత్మక జ్ఞాపకశక్తి తెలివితేటలు చదువులోనూ మేధస్సు కలిగి ముందుచూపుతో ఉంటారని పేర్కొన్నారు. ఈ పోటీలు ఆరు సంవత్సరముల నుంచి 16 సంవత్సరముల లోపు బాల బాలికలకు విడివిడిగా జరిగాయి. ఈ పోటీల నుంచి ప్రతి ఏజ్ గ్రూపు నుంచి పదిమంది బాలికలు పదిమంది బాలుర చొప్పున ఎంపికలు జరిగాయి. ఈ గెలుపొందిన 60 మంది క్రీడాకారులకు ట్రోఫీలు మెడల్స్ సర్టిఫికెట్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా రమాదేవి, గ్లోబల్ చెస్ అకాడమీ డైరెక్టర్ కోచ్ ఎస్కే కాసిం పాల్గొన్నారు. అంతేకాకుండా గెలుపొందిన క్రీడాకారులు జనవరి నెలలో పెద్దాపురం శ్రీ ప్రకాష్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగే నేషనల్ స్కూల్ గేమ్స్ కి జిల్లా తరపున ప్రోగ్రెసివ్ ఆధారంగా ఆడుతారని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ పాషా మందుల రాజీవ్ తెలిపారు.

కిశోర వికాసంపై శిక్షణ

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం కానూరులో స్త్రీ శిశు సంక్షేమ శాఖ శాఖ జిల్లా కార్యాలయంలో పెనమలూరు మండల పరిధిలో కిశోర వికాసం శిక్షకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి భానుమతి మాట్లాడుతూ కిశోర బాలికల సంపూర్ణ వికాసం కొరకు తీసుకోవలసిన చర్యలు, బాల్య వివాహాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ శాఖ లాయర్ శైలజ మాట్లాడుతూ ఫోక్స్ యాక్ట్ గురించి, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలకు, వారి రక్షణ కోసం పనిచేస్తున్న చట్టాల గురించి తదితరాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు ప్రాజెక్టు కమిటీ సిడిపిఓ బేబీ సుకన్య, డాక్టర్ మంజుల, బి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు.



ఎస్‌ఎఫ్‌ఐ ఉయ్యూరు మండల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఉయ్యూరు : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఉయ్యూరు మండల మహాసభ ఆదివారం ఉయ్యూరు శ్రామిక భవనం ఆవరణలో నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచిక స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండాని శ్రావణి ఆవిష్కరించారు. సీతారాం ఏచూరి, ప్రజా సంఘాల నాయకులకు నివాళులర్పించి ఆశయ సాధన కోసం ఉద్యమిస్తామని వారి అడుగుజాడల్లో నడుస్తామని ఉద్యమాభి వందనాలు తెలిపారు. మహాసభ ద్వారా ప్రభుత్వానికి పలు డిమాండ్లతో కూడిన తీర్మానాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పీజీ విద్యార్థులకు 77 జీవో రద్దు చేయాలని, ఫీజురీయింబర్స్ కల్పించాలని పెండింగ్లో ఉన్న 483 కోట్ల రూపాయలు విడుదల చేయాలని తీర్మానాలు చేశారు. మహాసభ సందర్భంగా ఉయ్యూరు మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉయ్యూరు మండల అధ్యక్షులుగా కె.మణికంఠ, ఉయ్యూరు మండల కార్యదర్శిగా టి.శ్రీరామ్, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులుగా మోహిత్ రెడ్డి, కే జగదీష్, పూజిత, హారిక, ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శులు దేవి వం ప్రసాద్, శ్రావణి, రాజు, జే.కార్తీక్‌లను ఎన్నుకున్నారు. వీళ్ళతోపాటు కమిటీ సభ్యులుగా మొత్తం 16 సభ్యులు ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న వై.నరసింహారావు

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి-చల్లపల్లి : పెంచిన విద్యుత్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్థానిక బస్టాండ్ ఎదురుగా సిపిఎం నేతలు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శివై. నరసింహారావు మాట్లాడుతూ ట్రూఅప్, సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారం మోపటం దుర్మార్గమని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు బాదుడే బాదుడు అంటూ ఆందోళన చేసిన తెలుగుదేశం పార్టీ నేడు అధికారం చేపట్టిన ఆరు నెలలకే ప్రజలపై మోయలేని విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండని కూటమి నేతలు ప్రతిపక్షం ఉండగా పిలుపునిచ్చారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాన్ని రద్దుచేసి, చార్జీల పేరుతో ప్రజలపై వేసిన భారాలను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ప్రభుత్వం స్పందించే వరకు స్మార్ట్ మీటర్లు అడ్డుకుంటామని సర్దుబాటు చార్జీలపై నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణరావు, మండల కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ మాట్లాడారు. మండల కమిటీ సభ్యుల బండారు కోటేశ్వరరావు, మేడేపల్లి వెంకటేశ్వరరావు, బళ్లా వెంకటేశ్వరరావు, కుంపటి బాబురావు, నంద్యాల ప్రభు, వెనిగళ్ళ వసంతరావు, మునిపల్లి సోమేశ్వరరావు పాల్గొన్నారు

కొండలమ్మ దేవస్థానం కేలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి - గుడివాడ : కొత్త సంవత్సరంలో కొండాలమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఆది వారం స్థానిక రాజేంద్ర నగర్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన 2025 నూతన సంవత్సర కేలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శివసంతోష్‌శర్మ, దేవస్థానం ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

చౌక డిపోల డీలర్ పోస్టులకు పరీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగాఉన్న రేషన్ షాపుల డీలర్ల భర్తీకి స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్లో ఆదివారం రాత పరీక్ష నిర్వహించారు. డివిజన్ పరిధి 7 మండలాలైన ఉయ్యూరు, పెనమలూరు, కంకిపాడు, తోట్లవల్లూరు, పమిడిముక్కల, పామర్రు, మొవ్వలో షుమారు 46 పోస్టులు ఖాళీకాగా వాటి భర్తీకి రాతపరీక్ష నిర్వహించగా 67 మంది పరీక్షకు హాజరయ్యారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో డబుల్స్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. స్థానికి వడ్డే శోభనాద్రి బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీల్లో ఉయ్యూరు, పరిసర ప్రాంతాల క్రీడాకారులు పాల్గొనగా విజేతలకు డండమూడి బాలకృష్ణ బహుమతులు అందచేశారు.

ఎన్నో వీరోచిత పోరాటాలు...

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభ జనవరి 3, 4, 5 తేదీల్లో జరగనుంది. ఎన్నో పోరాటాలకు కేంద్ర బందువుగా, ఎంతో మంది నేతలను అందించిన గడ్డగా పేరొందిన ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఆతిథ్యం ఇస్తోంది. మహాసభకు తిరువూరు ముస్తాబవుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో జరిగిన విరోచిత ఉద్యమాలు, పోరాటాలను గుర్తుచేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.

మరెన్నో చారిత్రక ఉద్యమాలు... తెలంగాణా పోరాట యోధులకు తిరువూరు ప్రాంతం బాసట

జిల్లాలో ఎన్నో చారిత్రాత్మక పోరాటాలు, ఉద్యమాలు జరిగాయి. కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర కార్యాలయం విజయవాడలోనే ఏర్పాటు కావడంతో జాతీయ, రాష్ట్ర నాయకులతో ఈ జిల్లా ఉద్యమానికి నేరుగా సంబంధాలు ఉండేవి. విజయవాడలో బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణం జరిగింది. 1944లో విజయవాడలోనే అఖిల భారత రైతు మహాసభ బ్రహ్మాండంగా జరిగింది. కామ్రేడ్ సుందరయ్య నాయకత్వాన బందరు కాల్వ పూడిక తీత లాంటి బృహత్తర కార్యక్రమాలను పార్టీ నిర్వహించింది. 1948 నుండి పోరుగునే ఉన్న తెలంగాణాలో నిజాం వ్యతిరేక పోరాటం జరుగుతున్న సమయంలో అండగా నిలిచి ఆర్థికంగా, ఆయుధ సరఫరా ద్వారా, కార్యకర్తలకు, నాయకులకు రక్షణ కల్పించడం ద్వారా సహాయ సహకారాలు అందించింది. మరోవైపు వర్గ శత్రువుల దాడులకు, ప్రభుత్వ క్రూర నిర్బంధానికి కూడ అంతే తీవ్రంగా గురయింది. కమ్యూనిస్టు ఉద్యమాన్ని రక్తపుటేరుల్లో ముంచినా, పాలకులు, భూస్వాములు, వారి తొత్తులు ఎన్ని ఘోరాలకు పాల్పడినా ప్రజలు బెదిరిపోలేదు. వీరోచితంగా ప్రతిఘటించారు. పోరాడే నాయకులకు ఆయుధాలందించి ఎల్లవేళలా వారిని కంటికి రెప్పలా కాపాడుకున్నారు. వారి త్యాగాలు భూస్వామ్య వ్యతిరేకోద్యమాలు ఉధృతం కావడానికి ఎంతో తోడ్పడ్డాయి. ఆనాటి పోరాటాల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు తర్వాత కాలంలో ఎన్నెన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ కమ్యూనిస్టుల, కష్టజీవుల ఉద్యమాభివృద్ధికి ఎనలేని కృషిచేశారు.

నిజాం వ్యతిరేక పోరాటానికి తోడ్పాటుకు

ఆనాడు తిరువూరు తాలూకాలో చాలా గ్రామాల్లో స్థానికంగా జమీందారులు, మొఖాసాదారులు, భూస్వాముల పెత్తనం కొనసాగుతుండేది. వారు ప్రజలను దోచుకోవడమే కాదు, నానారకాలుగా పీడించేవారు. ప్రజలపై దాడులూ చేసేవారు. ప్రకాశం ఆర్డినెన్సు ద్వారా కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించడంతో వారి ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. అయినప్పటికీ పార్టీపై ఆ నిషేధ సమయంలోనూ... కమ్యూనిస్టులు వారి అరాచకాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేశారు. అజ్ఞాతంగానే పనిచేస్తూ వారికి తగు రీతిలో బుద్ధి చెప్పారు. ఆ క్రమంలో పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, ప్రజల



సహకారంతో వారి అరాచకాలకు అడ్డుకట్ట వేయగలిగారు. 'దున్నేవాడికే భూమి' ఇవ్వాలన్నది ఆనాడు కమ్యూనిస్టుల నినాదంగా ఉండేది. ఆ నినాదమే ఆనాడు ఎంతోమంది మట్టిలో మాణిక్యాలు కమ్యూనిస్టు ఉద్యమంలోకి రావడానికి తోడ్పడింది. ఆనాడు ఉమ్మడి కృష్ణాజిల్లా సరిహద్దుకు ఆవల (తిరువూరు తాలూకా తెలంగాణా జిల్లాలకు సరిహద్దు ప్రాంతం), తెలంగాణా సంస్థానంలో నిజాం నవాబు దుర్మార్గ పరిపాలనకు వ్యతిరేకంగా.. భూమి, భుక్తి, విముక్తి కోసం ప్రజలు సాయుధ పోరాటం చేశారు. తెలంగాణా సంస్థానంలో నిజాం తన రజాకారు మూకలతో కమ్యూనిస్టులపై దాడులు చేశాడు. కమ్యూనిస్టు పార్టీ రైతాంగ గెరిల్లాలను ఏర్పాటు చేసి తాను ఆత్మరక్షణ చేసుకుంటూ శత్రువును ప్రతిఘటిస్తున్నది. గెరిల్లాలు (దళ నేతలు, సభ్యులు) నిజాం రజాకార్ల నుంచి తప్పించుకుంటూ.. వారిపై మెరుపు దాడులు చేస్తూనే.. తెలంగాణాలోని ఖమ్మం జిల్లాకు సరిహద్దునున్న తిరువూరు తాలూకా గ్రామాల్లో రక్షణ పొందుతుండేవారు. ఆవిధంగా తెలంగాణా ఉద్యమానికి తిరువూరు తాలూకాలోని కమ్యూనిస్టులు వెన్నుదన్నుగా నిలిచారు. అక్కడి నాయకులకు ఇక్కడ కార్యకర్తలు రక్షణ కల్పించారు.

తునికిపాడులో రాజకీయ పాఠశాల

అప్పటి తిరువూరు తాలూకాలోని తునికిపాడుకు ఉత్తరాన నిజాం సంస్థానం (హైదరాబాద్ స్టేట్) సరిహద్దుగా ఉండేది. తునికిపాడు గ్రామస్తుల బంధువులనేకమంది నిజాం సంస్థానంలో ఉండేవారు. ఆ గ్రామం సరిహద్దున ఉన్న నైజాం ప్రజల బాధలు వర్ణింపశక్యం కాకుండా ఉన్నాయి. ప్రజలు స్వతంత్రించి సభలు, ఉత్సవాలు చేసుకోవడానికి వీల్లేదు. వాటిని.. నిజాం ప్రభుత్వం అనుమతి ఇస్తేనే నిర్వహించుకోవాలి. ఇతర ప్రాంతాల నుంచి బంధువులు వచ్చినా నిజాం సంస్థానంలో ఉండటానికి వీలులేదు. ఆ సంస్థానంలో పంటల విలువకు మించిన శిస్తులు, శాయిరీ (కస్టమ్స్) పన్నులు, అధికారుల జులుం, లంచగొండితనం విపరీతంగా ఉండేది. తునికిపాడులో 1939 మే 25వ తేదీ నుంచి జూన్ 13 వరకూ రాజకీయ శిక్షణా శిబిరం కొనసాగింది. 20 రోజులపాటు జరిగిన ఈ రాజకీయ పాఠశాలకు నైజాం సంస్థాన ప్రాంతం నుంచీ, ఆంధ్ర ప్రాంతం నుంచీ సుమారు 50 మంది విద్యార్థులు హాజరయ్యారు. అయితే నైజాం సంస్థాన ప్రాంతం నుంచే ఎక్కువ మంది యువకులు పాల్గొన్నారు. ఈ శిబిరానికి అల్లినగరం, రామన్నపేట, కన్నెవీడు, ఖమ్మం, ఊటుకూరు, ముష్టికుంట్ల తిరువూరు, శనగపాడు, కొణతమాత్మకూరు, వీరులపాడు, విజయవాడ, నేలకొండపల్లి, నాగారపాడు తదితర గ్రామాల నుంచి విద్యార్థులు వచ్చారు. ప్రతిరోజూ ఉదయమూ, సాయంత్రమూ విద్యార్థులకు సైనిక కవాతు నేర్పారు. మధ్య మధ్య ఈ విద్యార్థులు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి కవాతు చేసేవారు. ప్రజలకు ధైర్యం, ఉత్సాహాన్ని ఈవిధంగా నింపేవారు.

నేడు జాబ్ మేళా

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 30న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపి రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, డాక్టర్ ఎల్.హెచ్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జెకెసి, జిల్లా ఉపాధి కల్పన శాఖ డిఆర్‌డిఎ, సిడ్ ఆఫ్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 30న జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామన్నారు. అడాప్ట్, టెక్నో టాస్క్, బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్నో సోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి కంపెనీలు పాల్గొంటాయన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్ల లోపువారు అర్హులన్నారు. పూర్తి వివరాలకు 8247766718 నెంబరును సంప్రదించాలని కోరారు.

లంక లితీష్ విగ్రహ నిర్మాణానికి సాయం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలోని వడ్డెర సంఘం నాయకులు ఓబన్న విగ్రహ నిర్మాణ కార్యక్రమానికి మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ రూ.లక్ష అందజేశారు. ఓబన్న కమిటీ వారికి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా లితీష్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మహానుభావులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. వడ్డెర కులానికి చెందిన ఓవన్న స్వాతంత్ర్య సమరయోధుడని, పోరాట యోధుడని ఇలాంటి గొప్ప వ్యక్తి విగ్రహం నిర్మాణానికి తన వంతు సహాయం చేయటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా చిన్న



ప్రజాశక్తి - గంపలగూడెం : గంపలగూడెం - తోటమూలకు చెందిన శ్రీ సాయి ఆటో యూనియన్ వర్కర్స్ అధ్యక్షునిగా తోటమూలకు చెందిన బలవంతపు చిన్న ఏకగ్రీవమయ్యారు. ఇటీవల యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం అనివార్యం కావడంతో, ఉపాధ్యక్షుడిగా జొన్నలగడ్డ కనకయ్య సెక్రటరీగా కొంగల రమేష్, కార్యవర్గ సభ్యులుగా పల్లపు మరేజ్, కంచిపోకు ప్రభాకర్, కె.నరసింహారావు, గౌరవ సలహాదారుగా ముత్యాల శ్రీనివాసరావు, కొంగల ప్రభాకర్‌రావు ఉన్నారు.



జిల్లా జడ్జిని కలిసిన అన్నెపాగ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట కోర్టుకు విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికను ఆదివారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేటకు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, పెనుగంచిప్రోలు మండల సివిల్ పరిధిని జగ్గయ్యపేట కోర్టు పరిధిలోనికి తీసుకురావాలని కోరారు. జిల్లా జడ్జి సానుకూలంగా స్పందించారు. బార్ సెక్రెటరీ దోమల సంతోష్, సీనియర్ న్యాయవాది వి.మధు, కోశాధికారి మెట్టెల ఆంజనేయులు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.వెంకటరామయ్య, పి.సత్య శ్రీనివాసరావు, న్యాయవాదులు జి.లక్ష్మీనారాయణ, రాజేంద్ర ప్రసాద్ కలిశారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయడం అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. బ్లూ మింట్ హెల్త్‌కేర్, కార్తిక్ హార్ట్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఊర్మిళానగర్‌లోని హెచ్‌బి కన్వెన్షన్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వందమందికి పైగా గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు చికిత్సను అందించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. సమాజ సేవలో భాగస్వామ్యమైన డాక్టర్ విశ్వనాథ కార్తీక్‌ను నిర్వాహకులు అభినందించారు.

మద్యం బాబుల వసతులు తొలగింపు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - జి.కొండూరు : జి.కొండూరు మండల కేంద్రంలో చికెన్ పకోడీ సెంటర్ల ముసుగులో మందుబాబులు మద్యం సేవించేందుకు వసతులు కల్పించిన ఆవాసాలను పోలీసులు తొలగించారు. మొత్తం జి.కొండూరు మండలంలో నాలుగు మద్యం షాపులకు అనుమతులున్నాయి. ఇవన్నీ ప్రధాన కేంద్రంలోనే నిర్వహిస్తున్నారు. అయితే వీటికి సమీపంలో కొందరు చికెన్ పకోడీ సెంటర్లో మందుబాబులు మద్యం సేవించేందుకు వీలుగా బల్లలు టేబుల్లు వేసి సకల సౌకర్యాలు కల్పించారు. దీనివలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజాశక్తి దృష్టికి తీసుకురాగా ప్రజాశక్తిలో ఆదివారం 'జి.కొండూరులో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు' అనే శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీంతో జి.కొండూరు ఎస్ఐ సతీష్ కుమార్ తన సిబ్బందితో మందుబాబులు సేవించే ఆవాస కేంద్రాలపై దాడి చేసి తొలగించారు. చికెన్ పకోడీ సెంటర్లు నిర్వహించే వారికి కౌన్సిలింగ్ ఇస్తూ ఎవరైనా ప్రజా రక్షణకు భంగం కలిగేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలుంటాయని ప్రధాన రహదారి వెంట ఎవరైనా మద్యం సేవించేందుకు ఆవాసాలు ఏర్పరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


ఆవాసాలు తొలగిస్తున్న దృశ్యం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సదస్సు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్లలో 2004-05 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సదస్సు స్థానిక ఒసి కళ్యాణ మండపంలో ఆదివారం ఘనంగా జరిగింది. వివిధ రంగాల్లో స్థిరపడిన అలనాటి విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత కలుసుకొని రోజంతా అత్యంత ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందోత్సాహాలతో గడిపారు. ఒకరినొకరు ప్రస్తుతం ఏ హోదాలో ఉన్నారో పరిచయం చేసుకుంటూ ఉద్వేగ భరిత క్షణాలు గడిపారు. అలనాటి మధుర స్మృతులు నెమరు చేసుకుంటూ, ప్రస్తుత జీవనంలో స్థిరపడిన అంశాల గురించి చర్చించుకుంటూ రోజంతా గురువులతో మమేకమై ఉల్లాసంగా కాలం గడిపారు. 2004-05 బ్యాచ్ పూర్వవిద్యార్థుల సదస్సుకు ముఖ్యఅతిథులుగా కంచికచర్ల జడ్‌పి హైస్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, విశ్రాంత డివైఇఒ ఎం.జార్జిరాజు, ఆచార్యులు మాస్టారు, కె.విజయ శ్రీ, రోహిణి, కపలవాయి ఓంకార్, కె.రఘునాథ ప్రసాద్, మొయినుద్దీన్, విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత గంగిరెడ్డి రంగారావు మాస్టారు, గౌతమి స్కూల్ అబ్బూరి రామారావు తదితర ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తమ మార్గ దర్శకత్వంలో విద్యార్థులు నేడు ఉన్నత స్థితికి చేరు కోవటం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రెండు దశాబ్దాల తర్వాత కూడా తమ స్నేహ బంధాన్ని నిలుపుకుంటూ ఒకరి నొకరు కలుసుకోవడం, స్నేహపూర్వక వాతావరణంలో తమ భావాలను వ్యక్తీకరించుకోవడం ఆనందదాయకం అన్నారు.


కలుసుకున్న పూర్వ విద్యార్థులు

31న హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీలను ఈ నెల 31వ తేదీ ఉదయం 8 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో తెరిచి లెక్కించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి తెలిపారు. గ్రామస్తులు, భక్తులు యాత్రికులు ఈ హుండీ లెక్కింపులో పాల్గొనవచ్చని తెలిపారు. దేవస్థానం తెలిపిన లైసెన్సు హక్కులకు జనవరి 2న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. పాటదారులు పాల్గొనాలని ఆలయ సహాయకమిషనర్, కార్యనిర్వహణాధికారి తెలిపారు. యాత్రికులు సమర్పించు తలనీలాలు పోగు చేసుకొను హక్కు లైసెన్సు, కొండ కింద ఉన్న 12 షాపులలో, కొండపైన గల 2 షాపులలో వ్యాపారం నిర్వహించుకొను హక్కు లైసెన్సులకు వేలం నిర్వహించనున్నట్లు చెప్పారు.

వి 4జీ సేవలు విస్తృతం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వొడాఫోన్ వి సంస్థ 4 జీ నెట్వర్క్ సేవలను విస్తృతం చేస్తున్నట్లు సంస్థ బిజినెస్ హెడ్ ఆనంద్ దాని తెలిపారు. నగరంలోని వి షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. 4 జీ నెట్ వర్క్ అనుభూతిని అందించడంలో తమ సంస్థకు ప్రశంసలు లభించాయని తెలిపారు. 4జీ వాయిస్ యాప్ అనుభూతి అనే నాలుగు కేతగిరీలలో వి అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని సేవలను అందిస్తున్నామని తెలిపారు.

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక



ప్రజాశక్తి-గన్నవరం : జనవరి 6 నుండి ఉత్తరాఖాండ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి ఫెన్సింగ్ అండర్ 17 ఛాంపియన్ షిప్ పోటీలకు ఉమ్మడి కష్ణా జిల్లా నుండి ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు జట్టు శిక్షకులు ధనియాల నాగరాజు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కష్ణా జిల్లా కార్యదర్శి నాగం సతీష్ బాబు ప్రోత్సాహంతో విజయవాడ వశిష్ఠ కళాశాల కానూరు కు చెందిన శాబర్ వ్యక్తి గత విభాగంలో అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించి తుది పోరులో రజత పతకం సాధించిన వర్షంత్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే కంచికచర్ల ఏకత్వ ఇంటర్నేషనల్ స్కూల్ లో 8 వ తరగతి చదువు తున్న యం యన్ యల్ కార్తీక్ ఫోయిల్ వ్యక్తిగత విభాగం లోకాంశ్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ధనియాల తెలిపారు. అలాగే బాలుర ఇప్పీ టీమ్ విభాగంలో కాంశ్య పతకం, శాబర్ బాలికల విభాగం లో కాంశ్య పతకం, బాలికల ఫోయిల్ విభాగంలో కాంశ్య పతకాలు సాధిందించినట్లు ఆయన తెలిపారు. కాగా శాబర్ బాలికల జట్టులో బి. శ్రీ దుర్గ, యన్. తనూజ కే.ధరణి శ్రీ ఏ లిఖిత , ఫోయిల్ బాలికల జట్టు లో పి. కీర్తి, ఓ. దేవి శ్రీ విద్య,వి సారిక బాలుర జట్టులో ఓ వెంకటేశ్వర రాజ్, యం.యన్.యన్ కార్తిక్,పి వి పవన్ కుమార్, సుప్రీత్ కష్ణ బాలుర ఇప్పీ జట్టులో ఏ. రెహన్ యం యశ్విన్ కే సన్నీ బి. చైతన్య కుమార్ లు ఉన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను కార్యదర్శి నాగం సతీష్ బాబు, ధనియాల నాగరాజు, గోగులమూడి విజయ్ కుమార్ అభినందించారు.

మార్కెట్ యార్డు చైర్మన్ల ఎన్నికకు పోటాపోటీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌ల కోసం పోటీ నెలకొంది. కూటమి ప్రభుత్వం సంక్రాంతి నాటికి భర్తి చేయనున్న నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా నందిగామ నియోజకవర్గంలో రెండు మార్కెట్ యార్డు చైర్మన్‌ల పదవులపై నియోజకవర్గంలో ఆసక్తి రేపుతోంది. ఎమ్మెల్యే తర్వాత అంతటి హెూదా కలిగిన పదవి మార్కెట్ యార్డు చైర్మన్. .ఇప్పటికే సుధీర్ఘ కాలంగా తెలుగు దేశం పార్టీలో ఉంటూ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎల్ఏ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేసిన కంచికచర్ల మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబుకు కంచికచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ పదవి దాదాపుగా ఖరారు అయినట్లు సమాచారం. అయితే నందిగామ మార్కెట్ యార్డు చైర్మన్ పదవి కోసం తీవ్రంగా పోటీ నెలకొందని సమాచారం. ఈ నందిగామ యార్డు చైర్మన్ పదవి బిసిలకు కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ యార్డు పరిధిలో పెనుగంచిప్రోలు, నందిగామ, చందర్లపాడు మండలాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధానంగా నందిగామ చందర్లపాడు మండలాల నుంచి తెలుగు దేశం పార్టీ బిసి నాయకులు పలువురు పోటీలో ఉన్నారు. నందిగామ మార్కెట్ యార్డు బిసిలకు కేటాయింపు అయితే దాదాపుగా నందిగామ, చందర్లపాడు మండలాల నుంచి సుమారు 7 గురు ఈ పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ యార్డు చైర్మన్ పదవి ఎవర్ని వరించనుందో తెలియాలంటే మరి కొద్ది రోజుల్లో తేలనుంది.

పోలీసుల అదుపులో మానస తేజ..?

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని)కి చెందిన గోడౌన్లో రేషన్ బియ్యం మాయం కేసులో ఎ2గా ఉన్న గోడౌన్ మేనేజర్ మానస తేజను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. పరారీలో ఉన్న మానస తేజను అదుపులోకి తీసుకొని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ కేసులో పేర్ని నాని సతీమణి జయసుధ ఎ 1గా ఉన్నారు. ఇప్పటికే మానస తేజ హైకోర్టులో క్వాష్ పిటీషన్ దాఖలు చేశారు.

అత్యాచార నిందితులను శిక్షించాలని ఆందోళన



గుడిబాడలో ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - గుడివాడ : మచిలీపట్నంలో బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అదేవిధంగా ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘ నాయకులు డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘాల (ఐద్వా) ఆధ్వర్యంలో ఆదివారం గుడివాడ పట్టణంలో ఏలూరు రోడ్డులో పాత కరెంట్ ఆఫీస్ సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శి సలీమ్, సమరం, ఐద్వా గుడివాడ మండల కార్యదర్శి పి రజినీలు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాలను అరికట్టాలని, మహిళలకు విద్యార్థులకు రక్షణ కల్పించాలని, అత్యాచారాలు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీధి వీధికి ఒక మద్యం షాపు, పాఠశాలల ముందు కాలేజీల ముందు కూడా మద్యం షాపులు ఏర్పాటు చేసిన ఈ ప్రభుత్వం మహిళలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎవరైతే అత్యాచారాలకు పాల్పడుతున్న వాళ్ళపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గుడివాడ మండల కార్యదర్శి నాగేంద్ర, కమిటీ సభ్యులు చింటూ, సాయి, పవన్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన

పెనమలూరు : బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ పెనమలూరు మండలం పోరంకిలో కార్మికనగర్‌లో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండల ఐద్వా మహిళా కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మీ, సిఐటియు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, పుసులూరి లక్ష్మీనారాయణ, డివైఎఫ్ఐ మండల నాయకులు సిహెచ్ రాంబాబు, సిఐటియు నాయకులు లావణ్య, ప్రజానాట్యమండలి నాయకురాలు భవానీ, ఐద్వా నాయకులు ఉప్పాడ ఈశ్వరీ, దుర్గ, గంగా తదితరులు పాల్గొన్నారు.



పెనమలూరులో ఆందోళన చేస్తున్న దృశ్యం



చెస్ విజేతలతో రోటరీక్లబ్ సభ్యులు

ఉయ్యూరులో జిల్లా స్థాయి చెస్‌పోటీలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. రామకష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన పోటీలకు పలు పాఠశాలల నుంచి 70 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చొప్పరపు నాగసుబ్రమణ్యం మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో చెస్ పట్ల ఆసక్తి పెరగడం మంచి పరిణామని, విద్యతో పాటు క్రీడలు, ఇతర అంశాలపట్ల ఆసక్తి పెంపొందించుకుని మంచి నైపుణ్యత సాధించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగి పేరు ప్రఖ్యా తులు గడించాలన్నారు. బొమ్మారెడ్డి సాంబశివరెడ్డి కుమార్తె, చెస్ స్టేట్ ప్లేయర్ జీ ఎస్ కీర్తి పోటీలకు న్యాయనిర్ణీతగా వ్యవహరించగా రోటరీ మాజీ అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అనీస్, సీకె వసంతరావు, సీహెచ్ఎ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అమీర్ మీర్జా పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు.



నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి : అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన తండ్రి కొడుకులకు మోపిదేవికి చెందిన రామకష్ణ గ్రాండ్ భక్తుల వసతి సముదాయం స్ఫూర్తి ప్రదాతలు రామకష్ణ గజలక్ష్మిల జ్ఞాపకార్థం నూతన వస్త్రాలు, బియ్యం, సరుకులు, వెయ్యి రూపాయలు నగదు ఆదివారం ఉదయం పంపిణీ చేశారు. స్వర్గీయ రామకష్ణ తనయుడు కష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ మారుతి ఆనియన్స్ వ్యవస్థాపకులు విశ్వం శెట్టి మొగిలేశ్వరగుప్తా ఆధ్వర్యంలో కోసూరువారిపాలెం శివారు గొల్లపాలెం గ్రామానికి చెందిన దేవన బోయిన కోటేశ్వరరావు వీరరాఘవులకు ఈ సాయం అందజేశారు. మోపిదేవికి చెందిన విస్సంశెట్టి రాజాబాబు, కోలుసు ధర్మారావు, రామకష్ణ, గ్రాండ్ సిబ్బంది ఓలేటి మాధురి, నీలం సరస్వతి, బాలసాని నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంస్మరణ సభ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం కంచల గ్రామం లో ఆదివారం టిడిపి గ్రామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్ తండ్రి వీరంకి ముత్యాలు సంస్మరణ సభ జరిగింది. నందిగామ కూటమి నాయకులు వీరంకి ముత్యాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎపి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ,మాజీ మంత్రి నెట్టం రఘురామ్ తదితరులు నివాళులు అర్పించారు.

మృతికి నివాళి

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణం సిఎం రోడ్డులో ఆదివారం మునగచర్ల గ్రామ టిడిపి నాయకులు చిరుమామిళ్ల రాము మాతమూర్తి పద్మావతి మృతి చెందారు. పద్మావతి పార్థివదేహాన్ని ఎపి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య నివాళులు అర్పించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-పెడన : పెడన పట్టణంలోని బ్రహ్మపురం భట్టా జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ 1989-90 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పాఠశాలలోని చుక్క రంగారావు కళావేదిక ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 35 సంవత్సరాల అనంతరం ఈ కలయిక ఎంతో ఆనంద ఉత్సాహంతో విద్యార్థులు జరుపుకున్నారు. అప్పటి పదవ తరగతి విద్యను అభ్యసించిన ఐదు సెక్షన్ల విద్యార్థిని విద్యార్థులు దాదాపు 300 మంది కలవడం ఎంతో విశిష్టతను సంతరించుకుంది. కార్యక్రమానికి ముందుగా మతి చెందిన తోటి విద్యార్థులకు ఘన నివాళులు అర్పించారు. వారు చదువుకునే సంవత్సరంలో ఉపాధ్యాయులుగా పని చేసిన వారిని ఆహ్వానించి వారిని నూతన వస్త్రాలతో సత్కరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థినులకు మ్యూజికల్ చైర్స్ నిర్వహించి బహుమతులు అందించారు. ఈ ఆత్మీయ కలయిక ద్వారా రాబోయే రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు రూపకల్పన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు మంజుసుభాషిని, భానుమతి, రవీంద్ర, బాజీ, తేజవతి, కే గ్లోరీ, బషీర్ అహ్మద్, రవీంద్ర, కష్ణారావు పాల్గొన్నారు.

తెలుగు భాష విస్తృతిపై మదనం

ముగిసిన ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభ



పుస్తకావిష్కరణలో ప్రముఖులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ కెబిఎన్ కళాశాలలో ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభ రెండో రోజు ఆదివారం ఘనంగా ముగిసింది. దీనిలో భాగంగా 'ఇతర రాష్ట్రాల ప్రతినిధుల సదస్సు' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర రాష్ట్రాలు, వివిధ దేశాల నుంచి వచ్చిన తెలుగు భాషాభిమానులు పాల్గొన్నారు. మరో వేదికపై తెలుగులో న్యాయపాలనపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.మన్మథరావు, జస్టిస్ బి.కృష్ణమోహనరావు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ నగేశ్ భీమపాక హాజరయ్యారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు. చెరుకూరి రామోజీరావు సభావేదికపై 'తెలుగులో న్యాయపాలన' అంశంపై నిర్వహించిన సదస్సులో పలువురు న్యాయమూర్తులు మాట్లాడారు.

సినిమా పాటల పోకడ మారాలి : రచయిత అనంత శ్రీరామ్

మరో సదస్సులో సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ మాట్లాడుతూ సినిమా పాటల విషయంలో పోకడ మారాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రేమ గురించి తప్ప ఇతర పాటలు సినిమాల్లో ఉండడంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సినిమాల కోసం కాకుండా అప్పుడప్పుడు తన సంతృప్తి కోసం కొన్ని పాటలు రాసుకుంటానని చెప్పారు. "సినిమా పాటలు రాస్తున్నప్పుడు ఎక్కడో ఒక చోట అసంతృప్తి ఉంటుంది. అది పెద్ద సినిమా అయితే హీరో పరిచయగీతం. హీరోయిన్ హీరోను చూసినప్పుడు వచ్చే ఒక ప్రేమ పాట. హీరో.. హీరోయిన్‌కి ప్రేమ కుదిరినప్పుడు వచ్చే ఒక యుగళగీతం. రెండో అర్ధ భాగంలో హీరో పోరాటానికి వెళ్తున్నప్పుడు.. నువ్వు సింహం, పులి అని పొగిడే పాట. ఆ తర్వాత సినిమాకి ఒక ఆట విడుపు ఇవ్వాలి కాబట్టి. ప్రత్యేక గీతం (ఐటమ్ సాంగ్). ఆఖర్లో అంతా సంతోషం వైపు పయనిస్తున్నామని హీరో.. హీరోయిన్లు నిర్ణయించుకుంటున్నప్పుడు వచ్చే ఉత్సాహ భరితమైన పాట. ఇదే సూత్రంతో పెద్ద సినిమాలు నడుస్తున్నాయి. చిన్న సినిమాలైతే ..ప్రేమ పుట్టినప్పుడు, వికసించినప్పుడు, ప్రేమ భగ్నమైనప్పుడు, మళ్లీ కలుసుకున్నప్పుడు వచ్చే పాటలు తప్పితే ఇంతకు మించిన సన్నివేశాల సృష్టి జరగట్లేదు. అదృష్టవశాత్తూ ఈ సంక్రాంతికి విడుదలవుతున్న 'సంక్రాంతికి వస్తున్నాం' అనే సినిమాలో గురువుపై అద్భుతమైన పాట రాసే అవకాశం లభించింది. త్వరలో మీరు కూడా ఆ పాటను వింటారు. సినిమా పాటలు రాస్తూ మన వ్యాసాంగం కుంటు పడకూడదన్న ఉద్దేశంతో అప్పుడప్పుడు నా సంతృప్తికోసం కూడా పాటలు రాస్తుంటా. అంతర్వేది వద్ద గోదావరి సముద్రంలో కలుస్తున్నప్పుడు, కృష్ణానది హంసలదీవి వద్ద సముద్రంలో కలిసే ప్రాంతాన్ని చూస్తే టి ఆకారంలో కనిపిస్తుంది. ఆ అద్భుత దృశ్యాన్ని చూసినప్పుడు పాట రాయాలనిపించింది. "ఎన్ని నదులు కలిస్తే.. ఎన్నెన్ని నదులు కలిస్తే ఏ లాభం. కడలిలో ఉప్పదనం కాస్త కూడా తగ్గనప్పుడు.

తెలుగులో తీర్పులకు ప్రత్యేక పదాలు అవసరం : మండలి బుద్ధ ప్రసాద్

తెలుగులో తీర్పులు ఇవ్వడం సులభం కాదని ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. ఇందుకోసం ప్రత్యేక పదాలు అవసరమని చెప్పారు. నిఘంటువులు చూసి చాలా పదాలు రాయాల్సిన అవసరం ఉందన్నారు. తాను అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తెలుగులో తీర్పుల కోసం అనేక చర్యలు చేపట్టినట్లు గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో విభజన వివాదం వల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. జిల్లా కోర్టుల్లో స్థానిక భాషల్లో తీర్పులు ఇవ్వవచ్చని అభిప్రాయపడ్డారు. బ్రిటిష్ హయాంలో తెలుగులో, నిజాం కాలంలో ఉర్దూలో తీర్పులు వచ్చాయని గుర్తుచేశారు. కొన్ని తెలుగు తీర్పులను హైదరాబాద్‌లో ప్రదర్శనకు పెట్టారని చెప్పారు. సీపీ బ్రౌన్ తీర్పులు కూడా తెలుగులో ఉన్నాయని పేర్కొన్నారు. "అన్ని జిల్లా కోర్టుల్లో తెలుగులో న్యాయపాలన జరపాలని 1974లోనే కేంద్రం ఆదేశాలిచ్చింది. కృష్ణా జిల్లాలో బ్రిటిష్ వారి హయాంలో అప్పటి న్యాయమూర్తి సీపీ బ్రౌన్ తెలుగు నేర్చుకుని తీర్పులన్నీ తెలుగులో ఇచ్చారు. హైకోర్టులో పూర్తిగా తెలుగులో న్యాయపాలన ఊహించలేం. సీఎం కార్యాలయంలో వ్యవహారాలు తెలుగులో జరగాలని గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తెలుగులో న్యాయపాలనపై సదస్సు ఏర్పాటు చేసి ప్రయత్నాలు చేశాం. ఇటీవల కాలంలో హైకోర్టులో తెలుగు భాషలో పలు తీర్పులనివ్వడం అభినందనీయం" అని మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు.

విచారణ తీరు కక్షిదారుడికి తప్పనిసరిగా తెలియాలి : జస్టిస్ కె.లక్ష్మణ్



తెలుగు అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు జస్టిస్ కె.లక్ష్మణ్ తెలిపారు. మాతభాషలో భావ వ్యక్తీకరణ చాలా స్పష్టంగా ఉంటుందన్నారు. 'కింది కోర్టు వ్యవహారాలు మాతృభాషలో జరుపుకోవచ్చని ఆదేశాలున్నాయి. మాతృభాష ఉండాలని కొన్ని రాష్ట్రాలు సుప్రీంకోర్టును కోరాయి. తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రం ఒక్క ప్రతిపాదన వెళ్లలేదు. హైకోర్టు వ్యవహారాలు తెలుగులోనే ఉండాలనే దానిపై చర్చ జరగాలి. కోర్టుల్లో జరిగేది 99 శాతం మందికి అర్థం కావడం లేదని సీజేఐనే చెప్పారు. తెలుగులో వాదనలు వినిపించేందుకు హైకోర్టుల్లో నిషేధం లేదు. భాష లేకపోతే పదానికి తేజస్సు ఉండదని మహనీయులు చెప్పారు. పదకోశం సరిగా లేక తెలుగులో తీర్పులు ఇచ్చేందుకు సమస్యలు వస్తున్నాయి. మాతభాషలో తీర్పులు ఇస్తేనే కక్షిదారులకు అవగాహన వస్తుంది. తెలంగాణ హైకోర్టులో 1,100 తీర్పులను అనువదించాం. ఏపీ హైకోర్టులో 547 తీర్పులను అనువదించారు. తెలుగులో 'లా' చదివితే న్యాయపాలన సమర్థంగా ఉంటుంది. కోర్టులో విచారణ జరిగిన తీరు కక్షిదారుడికి తప్పనిసరిగా తెలియాలి. ఎందుకు ఓడామో.. ఎందుకు గెలిచామో వారికి తెలియాలి. తెలుగులో న్యాయపాలన అమలుకు సూచనలు ఇవ్వాలి. సలహాలు, సూచనలపై చర్చించి సరైన చర్యలు తీసుకుంటాం"అని జస్టిస్ కె.లక్ష్మణ్ తెలిపారు.

తెలుగులో తీర్పులివ్వడం హర్షణీయం
హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వెంకట శేషసాయి



తెలుగులో చదువుకుంటే ఉద్యోగాలు రావని భయపడాల్సిన అవసరం లేదని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి అన్నారు. తెలుగులో చదువుకుని ఎందరో ఉన్నత స్థానాలకు వెళ్లారని.. తాము కూడా మాతృభాషలోనే చదువుకున్నామని చెప్పారు. వృత్తిరీత్యా ఆంగ్లం నేర్చుకున్నామన్నారు. కోర్టు వ్యవహారాలు అందరికీ అర్థం కావాలన్నారు. "కొందరు న్యాయమూర్తులు తెలుగులో తీర్పులు ఇవ్వడం సంతోషకరం. న్యాయాధికారి కొరిశపాటి బాలకృష్ణారెడ్డి మాటలను గుర్తుచేసుకుందాం.' అన్నారు. 'తేటతెలుగుతో న్యాయస్థానాన్ని నింపేద్దాం' అన్నారు. మన కక్షిదారులు, ముద్దాయిలు, న్యాయమూర్తులు, న్యాయవాదులు అందరికీ తెలుగు వచ్చు. ప్రజల కోసం పనిచేయాల్సిన సేవా సంస్థ.. న్యాయ వ్యవస్థ. రాష్ట్రంలో 99.99 శాతం మందికి తెలుగు వచ్చు. కోర్టుల్లో వాద ప్రతివాదాలు వచ్చీరాని ఆంగ్లంలోనే కొనసాగుతాయి. మన చట్టాలు కూడా ఆంగ్లంలోనే ఉన్నాయి. కోర్టు వ్యవహారాలు అందరికీ అర్థం కావాలి. కేసులు, విచారణల గురించి కోర్టుకు వచ్చిన వారికి తెలియాలి" అని జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి అన్నారు.

మాతృభాషలో న్యాయపాలనతోనే ప్రజలందరికీ న్యాయం
హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్

మాతృభాషలో న్యాయపాలన జరిగినప్పుడే ప్రజలకు న్యాయం చేకూరుతుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ అన్నారు. 'తెలుగులో న్యాయపాలన' సదస్సులో ఆయన మాట్లాడుతూ మాతృభాషలో భావవ్యక్తీకరణ బలంగా ఉంటుందన్నారు. భాషాపరంగా ఎదురవుతున్న అనేక సంక్లిష్టతలు దాటుకుని మాతృభాషపై మమకారంతో తెలుగులో తీర్పులో ఇస్తున్నామని వివరించారు.

అమ్మభాషను మాట్లాడదాం.. ఆత్మాభిమానం చాటుకుందాం
హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు



తెలుగు భాష అమల్లో లోపాలను సరిదిద్దుకుని ముందుకెళ్దామని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు అన్నారు. అమ్మభాషను మాట్లాడదాం.. ఆత్మాభిమానం చాటుకుందామని ఆయన పిలుపునిచ్చారు. తెలుగులో తీర్పులు ఇస్తేనే సులువుగా అర్థమవుతాయన్నారు. "తెలుగులో తీర్పు రాశాను అనే విషయంలో ఆనందంగా ఉంది. న్యాయమూర్తి అయ్యాక ఎక్కడికి వెళ్లినా మాతృభాషలోనే మాట్లాడాను. తెలుగులో తీర్పులు ఇస్తేనే ప్రజలకు సులువుగా అర్థమవుతుంది. తెలుగులో తీర్పు ఇచ్చినప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. ఆంగ్లంలో ఉన్న తీర్పును తెలుగులోకి మార్చి తీర్పు ఇచ్చా. ఈ తీర్పుల వల్ల అప్పీళ్లకు వెళ్లడం తగ్గుతుందని భావిస్తున్నా. తీర్పు తెలుగులో ఉంటే మరింత పారదర్శకత ఉంటుంది "అని జస్టిస్ కె.మన్మథరావు అన్నారు.

మాతృభాషను ఆప్షనల్ సబ్జెక్టుగా చేయొద్దు : జస్టిస్ బి. కృష్ణమోహన్

ప్రతి ఒక్కరూ తెలుగు భాష మాధుర్యాన్ని అనుభవించాలని జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. తల్లిదండ్రులు చిన్నారులకు భాషలోని లెస్సదనాన్ని తెలియజెప్పాలని.. మన కవులు, వాగ్గేయకారుల గురించి తెలియజేయాలని కోరారు. "మాతృభాషను కేవలం వాడుక భాషగానే పరిగణించడం సరైంది కాదు. పిల్లలకు తల్లిదండ్రులు మాతృభాష అందిస్తేనే భవిష్యత్తులో తెలుగు చూడగలం.. వినగలం. ఎందరో మహానుభావులు తెలుగు భాష అభివృద్ధి కోసం కృషి చేశారు. పాఠశాలల్లో మాతృభాషను ఆప్షనల్ సబ్జెక్టుగా చేయొద్దు. పదో తరగతి వరకు తెలుగు తప్పనిసరి సబ్జెక్టుగా అమలు చేయాలి. హైకోర్టులో మాతృభాష ఎక్కువగా అమలు చేయడంపై చాలా విధాలుగా ఆలోచన చేస్తున్నాం. ఆంగ్లంతో సమానంగా తెలుగులో అర్థం వచ్చేలా కచ్చితమైన పర్యాయపదాల సృష్టిపై కృషి చేస్తున్నాం. గతంలో కోర్టుల్లో అనువాదకుల పోస్టులుండగా తీసేశారు. తెలుగు అమలు కోసం ఆ పోస్టులను తిరిగి తీసుకురావాల్సిన అవసరముంది. కృత్రిమ మేధను వినియోగించుకుని కోర్టు ల్లో డిజిటలైజేషన్, ఆధునీకీకరణ చేస్తున్నాం. న్యాయస్థానాల్లో తెలుగు వ్యవహారాలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం" అని జస్టిస్ బి. కృష్ణమోహన్ అన్నారు.

తెలుగులో తీర్పులకు వారే స్ఫూర్తి : జస్టిస్ భీమపాక నగేశ్

మాతృభాషలో డాక్యుమెంట్ ఉన్నా కొందరు ఆత్మన్యూనతతో ఆంగ్లంలో చదువుతున్నారని జస్టిస్ భీమపాక నగేశ్ అన్నారు. తాము తెలుగులో తీర్పు ఇస్తే ఆంగ్లంలో అభినందనలు వచ్చాయని చెప్పారు. 'మాతృభాషలో చదువుకునే హైకోర్టు న్యాయమూర్తుల స్థాయికి ఎదిగాం. తెలుగు భాష సహకారంతో వృత్తిపరంగా ఎక్కువ బాగుపడ్డా. మాతృభాషలో తీర్పు ఇచ్చేందుకు నాకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, జస్టిస్ ఎన్వీ రమణ స్ఫూర్తి. తెలుగును బాగా చదవగలిగితే ఆంగ్ల అనువాదం, నేర్చుకోవడం చాలా సులభమవుతుంది. మనది అద్భుతమైన భాష.. దీన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది' అని అన్నారు.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి : ఎస్ఎఫ్ఐ



ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అశోక్, రత్నకమల్, రమేష్, తదితరులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాలని అందుకోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఏ అశోక్ అన్నారు. నగరంలోని ఎం.బి.భవన్‌లో ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్.జిల్లా మహాసభలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని అందుకోసం సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరం వుందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగానికి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వున్న స్కాలర్‌షిప్ప బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్లో మెస్ ఛార్జీలు నెలకి రూ.3వేలు పెంచాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్య అందరికీ స్కాలర్‌షిప్స్ ఇవ్వాలన్నారు. మధ్యాహ్నం భోజనం పథకం అక్షయ పాత్రకి ఇవ్వటం వల్ల విద్యార్థులు పౌష్టికాహారం అందదని అన్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలన్నారు. రేపు మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు రత్నకమల్, ఆలిండియా లాయర్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి రమేష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుందరయ్య పాల్గొని సందేశం అందజేశారు జిల్లా మహాసభలు తీసుకునే నిర్ణయాలపై భవిష్యత్తులో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమం నిర్మించాలని మహాసభకు చౌహార్ధ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ స్వామి, మాధవ్, ప్రసాద్, విజయవాడ నాయకులు ఒ.జశ్విన్, వంశీ, యశస్విని, జలిత తదితరులు పాల్గొన్నారు.